# విద్యార్థి వెలుగు

Volume II-Issue VIII

August 2019





– సంపాదకీయం

# సంఘము - సమర్పణ




**“యుఇయస్ఐ పరిచర్యలోనూ అలాగే మద్రాసులో జెహోవా షమ్మా సంఘంలోనూ పరిచర్య చేస్తూ సమయం గడిపేవాణ్ణి” – ప్రొఫెసర్ హన్నింగ్‌టన్ ఇనాక్**

ఇనాక్ తన చిన్నతనంలో త్రివేండ్రంలో ఉన్నప్పుడు తల్లిదండ్రులతో కలసి యల్.యం.ఎస్ చర్చికి వెళ్ళేవాడు. చదువు నిమిత్తం మద్రాసు పట్టణానికి వచ్చిన తర్వాత బ్రాడ్‌వేలోని జార్జిటౌన్‌లో ఉన్న వెస్లీ చర్చికి వెళ్తూ ఆ సంఘ సభ్యుడుగా కొనసాగాడు. ఇనాక్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసే సమయంలో ట్రిప్లికేన్‌లోని ప్రెసిడెన్సీ కళాశాల వసతి గృహంలో ఉండేవాడు. అప్పుడు ఎగ్‌మోర్‌లోని వెస్లీ చర్చికి వెళ్ళేవాడు. ఆ చర్చిలో సండే స్కూలు టీచరుగా కూడా పనిచేసేవాడు. కొన్నిసార్లు సి.యం.యస్. చర్చి నందు జరిగే సాయంకాలపు కార్యక్రమాలకు హాజరయ్యేవాడు.

ఆ దినాలలో (1927) బ్రదరన్ అసెంబ్లీకి చెందిన హాండ్లీ బర్డ్ ఫ్లకార్డులపై దేవుని వాక్యం వ్రాసి వాటిని పట్టుకొని మద్రాసు వీధులలో సువార్త ప్రకటించేవాడు. ఆయనను ఎంతో మంది యువకులు అనుసరించేవారు. వారంతా ఇనాక్‌కు స్నేహితులే. ఇనాక్ కూడా హాండ్లీ బర్డ్‌ను చూసి ఆ చర్చి పట్ల ఆకర్షితుడయ్యాడు. బర్డ్ గారు నిర్వహించే బైబిల్ క్లాసులకు క్రమం తప్పకుండా వెళ్ళేవాడు. 1931లో సైలస్ ఫాక్స్ గారి ద్వారా బాప్తిస్మము తీసుకున్నాడు. క్రమం తప్పకుండా ప్రభు భోజనంలో పాలు పొందేవాడు.

వైజాగ్ మెడికల్ కళాశాలలో బయాలజీ లెక్చరర్‌గా ఉద్యోగం చేసే దినాలలో (1931–49) కెనేడియన్ బాప్టిస్టు చర్చికి వెళ్ళేవాడు. 1940లో నీలగిరీస్‌లోని కూనూర్ నందు జరిగిన నాయకుల సమావేశంలో ఇనాక్, భక్త్‌సింగ్ గారిని మొట్టమొదటి సారిగా కలిసారు. మద్రాసు పట్టణంలో 1941, జులై 13న జెహోవాషమ్మా అసెంబ్లీ ప్రారంభించగా, యూనివర్సిటీ పరీక్షలు జరుపుటకు మద్రాసు వెళ్ళిన ప్రతిసారీ ఇనాక్ హాజరయ్యేవాడు. డిసెంబరులో జరిగే హోలీకాన్వొకేషన్‌లో విశ్వాసుల మధ్య ఉన్న ఐక్యతను, సహవాసాన్ని చూసి చాలా సంతోషించేవాడు. 1949లో మద్రాసు పట్టణానికి వచ్చిన తరువాత జెహోవాషమ్మా సంఘానికే హాజరయ్యేవాడు. అక్కడనే కొనసాగుతూ పరిచర్యలో పాలు పొందేవాడు. 1960లో సంఘపెద్దగా దేవుడిచ్చిన బాధ్యతను తీసుకున్నాడు. ఇది స్వదేశీ సంఘం కావడం ఆర్థిక అవసరాలకు దేవునిపై ఆధారపడడం ఇనాక్‌ను ఎక్కువగా ఆకర్షించాయి. యుఇయస్ఐ ఒక అంతర్ శాఖోద్యమంగా ఆర్థికావసరాలకు దేవునిపై ఆధారపడే పరిచర్యగా ఆవిర్భవించడానికి ఇది ఒక ప్రోత్సాహకం.

“నేను సంఘానికి ఇచ్చిన దానికంటే నేను సంఘం నుంచి పొందినదే ఎక్కువ”

– ప్రొఫెసర్ హన్నింగ్‌టన్ ఇనాక్

సంఘం అంటే ఒక కట్టడం, ఒక నిర్మాణం, ఒక అందమైన భవనం కాదు కానీ, అమూల్యమైన రక్తము చేత, అనగా నిర్దోషమును, నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తురక్తము చేత విమోచింపబడిన వ్యక్తుల సమూహము. వీరు క్షయబీజము నుండి కాక, శాశ్వతమగు జీవము గల దేవుని వాక్యమూలముగా అక్షయబీజము నుండి పుట్టింపబడినవారు. సత్యమునకు విధేయులై పవిత్ర హృదయులై ఉంటారు. (1 పేతురు మొదటి అధ్యాయం) ఈ విషయాలు ధ్యానిస్తూ అర్థం చేసుకుంటున్నప్పుడు సంఘంలో విద్యార్థుల, గ్రాడ్యుయేట్ల పాత్ర ఎంతో అమూల్యమైనది, అవసరమైనదిగా కనిపిస్తుంది. సౌవార్తీకరించడం, శిష్యులుగా తర్ఫీదు చేయడం వారు సంఘాన్ని, సమాజాన్ని సేవించడానికి ప్రోత్సహించడం యుఇయస్ఐ యొక్క విశిష్టత. కాబట్టి విద్యార్థి పరిచర్య దర్శనం కలిగి మన సంఘంలో విద్యార్థులముగా, గ్రాడ్యుయేట్స్‌గా నమ్మకమైన సాక్ష్యం కలిగి ఉండడానికి మనలను మనం దేవునికి సమర్పించుకుందాం. ఈ సమర్పణ అమూల్యమైనది.

**– యం. విజయ్ ప్రసాద్**

**August 2019**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS
Publication Trust

# contents

| | |
|---|---|
| 1. Understanding the Church and its Function | 4 |
| 2. క్రైస్తవ సంఘము – కుటుంబము | 10 |
| 3. WOMEN IN MINISTRY | 16 |
| 4. చర్చిలో ఇయు సండే | 21 |
| 5. సంఘ సంస్కర్త మరియు వేదాంతి – జాన్ కాల్విన్ | 22 |
| 6. సామూహిక బైబిల్ పఠనము (GBS) | 24 |
| 7. చర్చ్ రిలేషన్స్ సెల్, సెక్రటరీ గారితో | 26 |
| 8. విజ్ఞాపన ప్రార్థన – విశ్వాసి హృదయ స్పందన | 28 |
| 9. SIMPLE EXERCISES FOR BACK PAIN | 29 |


## EDITORIAL BOARD


Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor: Mr. Vijay Prasad, Hyderabad.
Litt. Dept. Secretary:
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.
Mr. David Bollampalli, Hyderabad.

## UESI-TS Account Details

Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:35233350086
IFSC code: SBIN0007641
Kindly inform the office after depositing
Ph. 7386598974/ 8074042465

**September: Vision and Owning the Ministry, October:Mind Matters**
**November: Spiritual Warfare**
**December: Incarnation**
Note: Please send your write-ups on or before 15th of every month to: editorvv2018@gmail.com





# Understanding The Church and its Functioning

**Introduction:**

• "The Church was chosen in Jesus before the foundation of the world. (Eph 1:4 – 6).Thus the Church is not of human creation, nor outcome of any merely natural tendency on the part of men to form a society which will give expression and effect to their faith. It is of divine origin, being fashioned above. .. Further, because it is begotten of God, nothing of earth can destroy it, no weapon formed against it never prosper. Whoever touches this, touches the apple of His eye, for it is His dearest treasure and His choicest gift to the world. Crowns and thrones may perish; Kingdoms rise and wane; But the Church of Jesus constantly will remain. Gates of hell can never ' gainst that Church prevail. We have Christ's own promise, and that cannot fail." (**Herbert Lockyer**, All the Doctrines of the Bible.p.233).

## WHAT IS THE CHURCH?

**Hebrew word:** - 'Qahal' gathering of the people of God – "Congregation of Yahweh". ( Acts 7: 38)

**Greek word:** 'Ecclesia' - the people of God.( 1 Pet 2: 9 )

Examples in the N.T: 1) Local group of believers – (Rom1: 7, 1 Cor 1: 2)

2) Company of all true believers – (John 10: 15, 16, 1 Pet 1: 1 -2, 2: 9)

## Teaching of Jesus Christ about the Church:

1. The kingdom of God – Mark 1:15
2. Peter's confession – Matt 16:18
3. The mission of the Church – John 20:21, Matt 28:18-20
4. The unity of believers in the Church – John 17:21-23

## Historical Foundation of the Church:

1. The book of Acts 2 presents how the Church started in the upper room.
2. On the day of Pentecost, they were all with one accord in one place.
3. *As they were praying and waiting upon the Lord, suddenly the power of the Holy Spirit came upon them.*
4. There was a great sound, mighty wind and lightening ( fire) and the people started speaking in tongues.
5. *Peter gave a message by clarifying their doubts and 3000 people accepted the Lord. The Church was inaugurated.*

## The purpose of the Church

1. *Worshipping - Acts 13: 1 -2, 2: 47*
2. *Praying - Acts 2: 42*
3. *Fellowshipping - Acts 2: 42*
4. *Teaching of God's word – Acts 2: 42*
5. *Sacraments - Participating in the Lord's table, Baptism – Act 2: 42,*
6. *Witnessing and sharing the gospel – Acts 1: 8, 2: 47*
7. *Discipling - helping to grow and enjoy full life in the Lord – John 10:10, Col 1: 28*
8. *Preparing as the Bride for the coming of the Lord Jesus Christ -*

*Eph 5: 22 – 27, Rev 19: 7, 21: 2*

## QUALITIES OF THE CHURCH:

***1.One Church:*** *There may be many denominations and differences, but believers of all churches belong to one body, "the Church"( Body of Christ) and one head – the Lord Jesus Christ.*

***2. Holy Church:*** *This holiness, positional holiness in Christ is on the basis of His work. It is not practical holiness. Because no one is perfect and we all are being sanctified by the working power of the Holy Spirit. But the goal of a believer and the Church is to grow into the holiness as it is mentioned in the following passages .1 Pet 2: 9, Eph 5: 26, 27*

***3. Catholic (Universal) Church:*** *'Catholics' is a Greek word, which means 'One' or 'Universal'. There may be so many churches in different denominations but all belong to the body "the Church "and one head "the Lord Jesus Christ. " We call it the Universal Church which can be understood in the following passages - Eph 4: 1 – 6, Rev 7: 9*

***4. Apostolic Church:*** *It means the doctrine, the teaching and the authority is derived from the Apostolic teaching. (Acts 2: 42) In Eph 2: 9 – 20, it is written " ….members of God's household, built on the foundation of the Apostles and Prophets, with Christ Jesus Himself as the chief corner- stone." At the same time the presence, leading and guidance of the Holy Spirit helps the members of the Church to maintain and practice the Biblical values given by God. ( John 16: 8)*

## TITLES OF THE CHURCH:

*1. God's people–1 Pet 2: 9, Titus s2: 14, Rev 21: 3*
*2. Body of Christ – Rom 12: 5, 1 Cor 12: 12 – 16, Eph 5: 23*

*3. The Bride of Christ – Eph 5: 22 – 27, Rev 19: 7, 21: 2*
*4. God's temple – 1 Cor 3: 16, 6: 19, Eph2: 20*

*5. God's family or God's household – Rom 8: 14 – 17, Eph 2: 19*

*6. God's Kingdom – Rom 14: 17, Col 1: 13*

*7. God's flock – John 10 _ 11 – 16, 1 Pet 5: 1 – 4*

## THE FUNCTION AND ADMINISTRATION:

***The Early Church model:*** *- Acts 2: 42 – 45.*

*They gathered regularly for*

*1. Fellowship 2. Prayer*

*3. Teaching of God's word,*

*4. Breaking of bread and*

*5. Sharing material goods according to the needs of the members. The priority was given to spiritual matters like prayer and teaching of God's word without neglecting the needy people ( Acts chap.6).*

♦ *To maintain the functioning in an orderly way there were clear roles and responsibilities in the Church. A broad outline can be seen as follows:*

***DIFFERENT ROLES IN THE CHURCH*** *–1 Tim 3: 1 – 13, Titus 1: 5 – 9, 1 Pet 5: 1 - 4*

## *CHRIST IS THE HEAD OF THE CHURCH*

*1. PASTORS 2. ELDERS*

*3. DEACONS*

*4. CONGREGATION MEMBERS*

## A MODEL CHURCH USED BY GOD – CHURCH AT ANTIOCH

**- Acts 11:19-29, 13:1-3**

*1. There was a zeal and burning desire for evangelism among them – 11: 19 20*

*2. There was the presence of God and the hand of the Lord was upon them – 11: 21*

*3. There was always new people added into the Church as they believed – 11: 21, 24*
*4. There was systematic teaching of*

*God's word among them – 11: 26*

*5. There was a life of testimony - by seeing their lives, people given nick name' Christians'– 11: 26*

*6. There was the leading of the Holy Spirit to know God's guidance – 11: 27 – 28*

*7. There was a concern and care for the needy and people gave for the needy – 11: 29*

*8. There was a plural leadership and there was no one man show in the Church – 13: 1*

*9. There was worship and fasting prayer in the Church – 13: 2*

*10. There was an obedience to the leading of the Holy Spirit to send first missionaries for the world mission – 13: 3*

## The Role of Student ministry in building the Church

♦ **Samuel Mills. Jr** (1783 – 1818) Student of Williams college, North America and his believing friends in the prayer group were a cause to form the American Board of Commissioners for Foreign Missions in 1810. By this mission, Adoniram Judson and four other missionaries came to India and Burma in 1812.

♦ **Charles Wesley and John Wesley** as students along with other friends formed a 'Holy Club' in Oxford University, out of which the Methodist Church was formed.

♦ **Charles Simeon** was conducting a prayer meeting and Bible study for students in Cambridge University. Out of this Bible study, Inter Collegiate Christian Union was formed in 1877,which gave roots for IFES Out of Cambridge C.U Hudson Taylor, C.T. Stud and many other missionaries went around the world for reaching the unreached and establishing Churches.

♦ Right in our country, God used UESI, to raise great men like Dr. Theodore Williams who formed IEM and DR. Samkamlesen who was co-founder of FMPB. In North India, Bro. Alex formed Operation Agape through which many churches were formed and working for God. There are many UESI graduates who formed Church based ministries all over India and building the Church for the glory of God.

## CONCLUSION

♦ Right now, there is so much of need in local churches for the right preaching and teaching of God's word. (UESI) student ministry has greater role to play to strengthen the Church through systematic teaching of God's word and expository preaching. UESI graduates, staff and even students who are trained in systematic Bible study; teaching and Expository preaching need to give their time to help local churches function Biblically. Therefore, each student and graduate needs to be a faithful member of a local church by using his/her talents to help in the local churches. Here we need God's wisdom to balance activities of the student's ministry and local church. We also need to maintain good relationship with the pastor and the elders of a local church, so that we can mutually support and encourage the ministry. Ultimately we all are working for building the Church – the Bride of Christ, for the Second Coming of the Lord Jesus Christ. May the Lord God help us to have healthy relationship with the local churches and work for the glory of God.

### Questions to discuss

*1. What does the Bible teach about the Church and what is the difference between the Church and student ministry?*

*2. How do we understand the purpose and qualities of the Church?*

*3. What is the role of student ministry in building the Church?*

*4. Can a believer actively work in a student ministry without attending the local Church? How can we justify?*

*5. How can we – UESI improve Relationship with the Church?*

*M.Krishnaiah, Former UESI National Staff Partnership India, Director, Secunderbad.*

# స్నేహం అంటే ఇదే..!!

**ఏమని చెప్పను..!!!**
దాహంగా ఉంది అంటే !!
తన దాహాన్ని లెక్క చేయకుండా నా దాహాన్ని తీర్చిన
నా స్నేహితుని గురించి !

**ఏమని చెప్పను..!!!**
తప్పు చేసింది నేనే !!
కానీ, నా తప్పు తన మీద వేసుకొని నన్ను తప్పించిన
నా స్నేహితుని గురించి !

**ఏమని చెప్పను..!!!**
నువ్వు వద్దు అని తన దగ్గరి నుంచి దూరంగా పారిపోయినా !!
నా కోసమే వచ్చే
నా స్నేహితుని గురించి !

**ఏమని చెప్పను..!!!**
నా మీద నాకు నమ్మకం లేకున్నా !!
నాపై నమ్మకం ఉంచిన నమ్మకమైన
నా స్నేహితుని గురించి !

**ఏమని చెప్పను..!!!**
నిరీక్షణ లేని నా జీవితానికి !!
నిరీక్షణను కలిగించిన
నా స్నేహితుని గురించి !

**ఏమని చెప్పను..!!!**
ఎలా జీవించాలో తెలియని నాకు !!
ఇలా జీవించాలని చూపించిన
నా స్నేహితుని గురించి !

**ఏమని చెప్పను..!!!**
నా కోసం తనను తాను కాదని !!
తన సర్వస్వం నా కోసం అర్పించి మరణించిన
నా స్నేహితుని గురించి !

ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నో మరెన్నో...!!!
కానీ అతను, అతడి స్నేహం లేకపోతే నిజంగా ఇప్పుడు
మీరు చూస్తున్న నేను, నేను కాదు.
నాకు తెలిసి **నిజమైన స్నేహం అంటే ఇదే...!!!**

- Chidananda. Tirupati - Eu

Secretary...
**EVANGELISM & TESTIMONY Department**


# సమాచార మరియు ప్రార్థన లేఖ...

ప్రియమైన జిల్లా కోఆర్డినేటర్లకు, యేసు క్రీస్తు నామములో శుభములు తెలియచేస్తూ.. ఈ సంవత్సరం సువార్త పని, ప్రార్థనా సమావేశాలతో ప్రారంభం కావడం సంతోషించదగిన విషయం. మన పరిచర్యలో ఆగష్టు నెలలో జరిగే Evangelistic Camps అత్యంత కీలకమైనవని మనమెరుగుదము. ఆ క్యాంపుల గురించి కొన్ని విషయాలు మీతో పంచుకోవాలని ఆశిస్తున్నాను.

1. క్యాంపులకు ముందు, తరువాత ఆయా EU పరిధిలో ప్రార్థనకు సమగ్రమైన ప్రణాళికలు కలిగి ఉందాము.
2. ప్రతి సెషన్ లో సమయపాలన విషయంలో అత్యంత జాగ్రత్త వహిద్దాము.
3. Doctrine సెషన్‌కి ఇచ్చిన 1:30 గంటల సమయంలో 1:15నిమిషాల సమయాన్ని ప్రెజెంటేషన్ కోసం వాడుకొని, మిగిలిన 15 నిమిషాల సమయాన్ని డిస్కషన్ కోసం వాడేటట్లు ఆ స్పీకర్ తో మాట్లాడండి. గత సంవత్సరం జరిగిన EC లలో కొన్నిచోట్ల 2 గంటలకు మించి Doctrines తీసుకున్న సందర్భాలు ఉన్నాయి. అలా అయితే క్రొత్తగా వచ్చిన పిల్లలు చాలా ఇబ్బంది పడతారు.
4. GBS విషయంలో కూడా 45 నిమిషాలు డిస్కషన్ కోసం 15 నిమిషాలు Sum up కోసం ఉండేటట్లు చూద్దాం.
5. Practical Talks లో కూడా తప్పకుండా డిస్కషన్ ఉండేటట్లు మరియు ఇచ్చిన సమయంలో ముగించేటట్లు చూడగలరు. లేకపోతే గేమ్స్ టైమ్ మిస్ అయ్యే అవకాశం ఉంది.
6. Devotion కూడా సమయంలోపు ముగించడం మరియు ఉదయం నుండి జరిగిన సెషన్స్ ని గుర్తు చేస్తూ ముగింపు ఇవ్వడం ప్రయోజనకరంగా ఉంటుంది.
7. Speakers అందరికీ మిగిలిన speakers ఏమేమి తీసుకుంటున్నారో communicate చేయడం ద్వారా వారి మధ్య చక్కని coordination ఉండేలా చూడగలరు.
8. సువార్త కరపత్రికలు (Gospel Tracts) తెలంగాణా రాష్ట్ర కార్యాలయములో సిద్ధముగా ఉన్నాయి. వినియోగించుకోగలరు. ఈ విషయాలు మీ EU సెక్రెటరీస్ కు తప్పక తెలియచేయగలరు "మనము అడుగు వాటి అన్నింటికంటే ఊహించు వాటి అన్నింటికంటే అత్యధికముగా చేయ శక్తిగల దేవుడు మనకు తోడై ఉండి కార్యాలు సఫలము చేయును గాక"

**- Mr. K.Hari Babu Secretary, E&T Dept**

# Live Your Call,
# Reach Your Goal!




Is your heart burdened for Telangana?

Are you called for Ministry among
Students, Youth or Children?

Come, be a God's Chosen Vessel, in the more than two thousand villages and towns around Hyderabad, which do not have a single Christian!

Join 60x360 Youth Ministry
(A Wing of Visual Word Media, Hyderabad)

**For Full time or Part time Mission.**

For Details Contact:
John Christopher, Visual Word Media,
9502264284



# క్రైస్తవ సంఘము – కుటుంబము

గ్రీకు మాట "ఎక్లీషియా" (ఎక్-బయటకు, కెలియో – పిలువబడిన) అంటే బయటకు పిలువబడినవారు అని అర్థం. క్రొత్త నిబంధనలో 114 సార్లు వాడబడిన 'ఎక్లీషియా' అను మాట 'సంఘము'గా తర్జుమా చేయబడింది. ఆదిమ క్రైస్తవులు తాము "బయటకు పిలువబడినవారు" గా చూసుకున్నారు. సంఘములో వివిధ ప్రజలు రకరకాల వరములు కలిగి త్రియేక దేవుని ఆరాధిస్తూ, అందరూ కలిసి దేవుని వాక్యమును ధ్యానిస్తూ, ఒకరి భారములను ఒకరు పంచుకుంటూ, ఒకరినొకరు బలపరచుకుంటూ, ఒక సహవాసముగా మరియు ఒక కుటుంబముగా అభివృద్ధి చెందుతూ ఉంటారు.

**ఆదిమ సంఘము :**

యెరూషలేములోని సంఘ సభ్యులు ఆపొస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుట యందును, ప్రార్థన చేయుట యందును ఎడతెగకయున్నారు. వారు ప్రతి దినము దేవాలయములో తప్పక కూడుకొనుచు, ఇంటింట రొట్టె విరుచుచున్నారని, మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను అని అపొ.కా. 2:42-47లో వ్రాయబడింది.

**మొదటి శతాబ్దములో ఇంట ఉన్న సంఘాలు :**

1. అపొ.కా 16:40 : వారు చెరసాలలో నుండి వెలుపలికి వచ్చి లూదియ ఇంటికి వెళ్ళిరి, అక్కడి సహోదరులను చూచి, ఆదరించి బయలుదేరి పోయిరి.

2. రోమా 16:44, 1 కొరింథీ 16:19 : ..... అకుల ప్రిస్కిల్ల అనువారును, వారి యింటనున్న సంఘమును, ప్రభువునందు మీకు అనేక వందనములు చెప్పుచున్నారు.

3. కొలస్సి 4:15 : లవొదికయలో ఉన్న సహోదరులకును, నుంఫాకును వారి యింట వున్న సంఘమునకు వందనములు చెప్పుడి.

4. ఫిలేమోనుకు 1, 2 : ఫిలేమోనుకు, .... నీ యింట వున్న సంఘమునకును శుభమని చెప్పి వ్రాయునది.

5. అపొ.కా. 12:12 : .... మార్కు అను మారు పేరు గల యోహాను తల్లియైన మరియ యింటికి వచ్చెను, అక్కడ అనేకులు కూడి ప్రార్థన చేయుచుండిరి.

క్రైస్తవ్యం విస్తరించినకొలది ప్రత్యేక భవనాలలో దేవుని ఆరాధించడం మొదలయ్యింది. ఈ ఆధునిక యుగంలో ప్రతి విశ్వాసి, ఒక స్థానిక సంఘములో సభ్యునిగా ఉంటూ, ప్రపంచ సువార్తీకరణ నెరవేర్పులో తన వంతు పాత్ర నిర్వర్తించబద్ధుడైయున్నాడు.

**యుఇయస్ఐ – సంఘము :**

యుఇయస్ఐ ఒక సంఘము కాదు. ఒక అంతర్శాఖోద్యమము (Interdenominational movement) యుఇయస్ఐ సభ్యులు తమ సంఘంలో చురుకైన పాత్ర పోషించాలని స్పష్టం చేయబడింది. రక్షణ పొందిన విద్యార్థులను ఆరాధనకు నడిపిస్తూ వివిధ సంఘకార్యక్రమాలలో పాల్గొంటూ, తమ తలాంతులతో, ఆత్మీయ వరములతో, వనరులతో సంఘంలో తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలి.

**సంఘాన్ని ఎలా ఎంచుకోవాలి :**

1. సార్వత్రిక సంఘము : అన్ని కాలాల్లోని, అన్ని ప్రాంతాల్లోని విశ్వాసులందరూ ఈ సంఘానికి చెందిన వారు.

2. స్థానిక సంఘము : ఇది ఒక ప్రత్యేక స్థలంలో సమకూడుతున్న విశ్వాసుల గుంపు. ఉదా : కొరింథులోని సంఘము. సంఘమును ఎంపిక చేసే విషయంలో అందమైన భవనాలకు, బహిరంగ ఆర్భాటాలకు ఆకర్షితమై మోసపోకూడదు. రక్షణ సువార్తను నొక్కి వక్కాణిస్తూ, ప్రార్థన, బైబిలు స్టడీ, మిషనరీ పరిచర్య వంటి అంశాలకు ఏ సంఘమైతే ప్రాధాన్యతనిస్తుందో, దానిని పరిపక్వ సంఘముగా చెప్పవచ్చు. సంఘమును ఎంచుకున్న తరువాత దానికి కట్టుబడి ఉండాలి. అంతేగాని చిన్న చిన్న బలహీనతలను ఎత్తి చూపుతూ, విమర్శిస్తూ ఒక సంఘం

నుండి మరొక సంఘానికి మారిపోకూడదు. ఆత్మీయ మేలు పొందుతున్న ఆ సంఘ క్షేమం కొరకు, అభివృద్ధి కొరకు ప్రార్థన, సహాయ సహకారాలు అందించాలి.

**సంఘము – బాధ్యతలు :**

సంఘము దేవుని స్వాస్థ్యము. సంఘమునకు క్రీస్తు శిరస్సు. సంఘములో ఏవిధంగా ప్రవర్తించాలో బైబిలు నేర్పుతుంది. "అయినను నేను ఆలస్యము చేసిన యెడల దేవుని మందిరములో అనగా జీవము గల దేవుని సంఘములో జనులేలాగు ప్రవర్తింపవలెనో అది నీకు తెలియవలెనని ఈ సంగతులను నీకు వ్రాయుచున్నాను..." 1 తిమోతి 3:15. సంఘ సభ్యులు మంచి నడవడి కలిగి, మాదిరికరమైన జీవన విధానాన్ని ఇతరులకు చూపాలి.

1. ఆదివారం ఆరాధనకు, ఇతర సంఘ కార్యక్రమములకు క్రమం తప్పకుండా హాజరు కావాలి. 'తన వాడుక చొప్పున విశ్రాంతి దినమందు సమాజమందిరములోనికి వెళ్ళి, చదువుటకై నిలుచుండగా...." లూకా 4:16. క్రీస్తు ప్రభువు సమాజ మందిరానికి క్రమంగా వెళ్ళాడు. చిన్న చిన్న కారణాలు చూపించి, ఆరాధనకు వెళ్ళకపోవడం మన ఆత్మీయహీనతను చూపుతుంది. కుటుంబము అంతా కలసి, సిద్ధపడి సంఘానికి వెళ్ళడం, సమయాన్ని పాటించడం, ఉత్సాహంగా పాల్గొనడం కుటుంబంలో ఒక క్రమశిక్షణను తీసుకుని వస్తుంది. వంట కార్యక్రమం ముందు రోజే సగం ముగించుకోవాలి. పిల్లల బట్టలు, బైబిళ్ళు సిద్ధపరచుకోవాలి. ఇతర విశ్వాసులతో కలిసి దేవుని ఆరాధించడం, ప్రభువు బల్లలో పాలు పొందడం చాలా ప్రాముఖ్యం.

''కొందరు మానుకొనుచున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనికొకడు హెచ్చరించుచు..." హెబ్రీ 10:24-25. ఆదివారం నాడు లోకల్‌గా జరిగే ఇయు/ఇఐఎఫ్ కార్యక్రమములు జరుపుకొనకపోవడం మంచిది. తప్పని పరిస్థితులలో సాయంత్రం 2 గంటల ప్రోగ్రాము సరిపోతుంది. సంఘంలో సమయపాలన, దేవుని సన్నిధిని గౌరవించడమే.

**2. ప్రార్థన :**

సంఘములో జరిగే ప్రార్థన కూటములకు, బైబిల్ స్టడీలకు తప్పక వెళ్ళాలి. పిల్లల హోమ్‌వర్కు త్వరగా ముగించి, వారిని కూడ ప్రార్థనకు తోడుకొని వెళ్ళాలి. కుటుంబ ప్రార్థనలో స్థానిక సంఘకాపరి కొరకు, పెద్దల కొరకు అవసరాల కొరకు ప్రార్థించాలి.

**3. తలాంతులను, వరములను సంఘాభివృద్ధికై వాడాలి :**

ఎ) పాటలు పాడుట : యెహోవాకు రమ్యముగా కీర్తనలు పాడాలి, సభ్యులందరిని చక్కగా నడిపించాలి. దేవుని ఘనపరచాలి.

బి) వాయిద్యములు : కీర్తనలు 150లో వివిధ వాయిద్యముల ద్వారా దేవుని స్తుతించాలని వ్రాయబడింది.

చిన్నతనం నుండి, పిల్లలకు కుటుంబ ప్రార్థనలో వాయిద్యాలు వాయించడం అలవాటు చేయాలి.

సి) సండే స్కూలు : సంఘములో చిన్న బిడ్డలను ప్రభువు దగ్గరకు నడిపించి, రక్షణ అనుభవము పొందేలా, సండేస్కూలు టీచర్లుగా బాధ్యత వహించాలి.

డి) యూత్ మీటింగ్ : క్రైస్తవ యౌవనస్థులు ఎన్నో ఒత్తిళ్ళకు లోనవుతున్నారు. వారికి చక్కని బోధన, కౌన్సిలింగ్ ఇవ్వడానికి ముందుకు రావాలి.

ఇ) వాక్య పరిచర్య : దేవుడు అవయవములలో ప్రతి దానిని తన చిత్త ప్రకారము శరీరములో ఉంచెను.

1 కొరింథీ 12:18, కొందరిని బోధకులుగా నియమించెను. వాక్యమును చక్కగా విభజించి, వివరించే వరమును కలిగియుంటే, అవకాశము ఇవ్వబడినప్పుడు వాక్య పరిచర్య చేయాలి.

**4. ఇవ్వడం :**

మొదటి శతాబ్దం క్రైస్తవులు ప్రదర్శించిన గొప్ప లక్షణం దాతృత్వం, దేవునికి, ఇతరులకు ఇవ్వాలన్న మనసు లేనివారు ఆధ్యాత్మికంగా పేదవారుగా ఉండిపోతారు. దేవునికి యిష్టపూర్వకంగా, సంతోషంగా ఇవ్వాలి. "సణుగు కొనకయు బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను. దేవుడు ఉత్సాహముగా ఇచ్చు వానిని ప్రేమించును" 2 కొరింథీ 9:7, సంఘములోని ఆర్థిక అవసరాలకు ప్రార్థించి స్పందించాలి. పేదవారిని గుర్తించి వారికి సహాయము చెయ్యాలి.

**5. తెరువబడిన గృహము :**

ప్రిస్కిల్ల, అకుల గృహంలో అపొల్లోను చేర్చుకొని దేవుని మార్గము మరి పూర్తిగా విశదపరచారు. అ.పొ.కా 18:26 అతనికి ఉపదేశం ఇవ్వడం ద్వారా ఆ కుటుంబము, సంఘానికి విలువైన సేవ చేసి ఎప్పటికీ నిలిచి ఉండే ఆదర్శాన్ని చూపారు. గృహంలో, ఆతిథ్యమివ్వడం ఒక భాగము మాత్రమే. దానితో పాటు సలహాలివ్వడం, ప్రోత్సాహపరచడం, మంచి సంభాషణ కలిగి ఒకరినొకరు అర్థము చేసికోవడం, పరిచర్యకు పురికొల్పడం

వంటి ఎన్నో అంశాలుంటాయి. తెరువబడిన గృహాలున్న సంఘము వర్ధిల్లుతుంది. "పరిశుద్ధుల అవసరములలో పాలుపొందుచు, శ్రద్ధగా ఆతిథ్యము ఇచ్చుచుండుడి" రోమా 12:13

**6. దర్శించుట :**

వ్యక్తులతో సంబంధ బాంధవ్యాలు మెరుగుపరచుకోవడానికి ఉత్తమమార్గం "దర్శించడం". ఇది కొంత త్యాగముతో కూడినది. సమయాన్ని, ధనాన్ని వెచ్చించవలసి వస్తుంది. "మేము మీ ముఖము చూచి మీలో ఉన్న లోపము తీర్చునట్లు అనుగ్రహించుమని రాత్రింబగళ్ళ అత్యధికముగా దేవుని వేడుకొనుచుండగా...." 1 థెస్స 3:10. థెస్సలోనిక లోని క్రైస్తవులు విశ్వాసంలో ఇంకా ఎదగాలని, వారిని దర్శించి, ఉపదేశము చెయ్యాలని పౌలు ఎంతో ఆశిస్తున్నాడు. సంఘ సభ్యులను, వారి గృహాలను దర్శించినప్పుడు, వారి స్థితిగతులు బాగా అర్థమవుతాయి. వ్యాధులలో, సమస్యలలో ఉన్నవారికి ఎంతో ఊరట కలుగుతుంది. వారితో తక్కువ మాట్లాడి, ఎక్కువగా వారి మాటలను వినాలి. సహృదయంతో వారి పరిస్థితులను అర్థం చేసుకొని, ప్రార్థించి రావాలి. యాకోబు 1:27

**7. కమిటీ బాధ్యతలు :**

సంఘములో పెద్దలుగా, పరిచారకులుగా ఎంచబడినప్పుడు, ఆ బాధ్యతను స్వీకరించి, సంఘ ఆత్మీయ ప్రయోజనాల కొరకు పాటుపడాలి. పవిత్రంగా, నిజాయితీగా, నీతిగా జీవిస్తూ ఎవరూ నిందమోపలేని వారిగా ఉండాలి. దేవుని వాక్యజ్ఞానము కలిగి కుటుంబము, ఉద్యోగము, పరిచర్యలను సమతుల్యం చేసుకుంటూ పనిచేయాలి.

**8. సాంఘిక కార్యక్రమాలు :**

సత్క్రియలు పాప విముక్తికి కారణం కాదు, అయితే మంచి పనులు, వారు పాపవిముక్తి పొందారనడానికి ఒక నిదర్శనం, క్రియలు లేని విశ్వాసము మృతము. యాకోబు 2:17. హాస్పిటల్స్‌ను దర్శించుట, అనాథ ఆశ్రమాలకు చేయూతనిచ్చుట, వృద్ధ ఆశ్రమాలకు అండగా నిలబడుట వంటి కార్యక్రమాల్లో, కుటుంబాలుగా పాల్గొనాలి. పిల్లలకు క్రైస్తవులంగా, మనం సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని నేర్పించాలి.

**9. యుఇయస్‌ఐ గూర్చిన అవగాహన :**

సంవత్సరానికి ఒకసారి ఇయు సండే జరపడం వలన సంఘకాపరికి, పెద్దలకు, సభ్యులకు విద్యార్థుల పరిచర్య ప్రాముఖ్యతను తెలియపరచవచ్చు. వివిధ కాలేజీలలో జరుగుతున్న పరిచర్యను వివరించి, వారి ప్రార్థన సహకారమును కోరాలి. ఇయు సాహిత్యము, మ్యాగజైనులను పరిచయం చేయాలి. సంఘ, సమాజ అభివృద్ధిలో ఇయు పాత్రను విశదీకరించడం ద్వారా మన దర్శనము, భారము వారికి అర్థమవుతుంది.

**10. సంఘములో ప్రతి సభ్యునికి బాధ్యత ఉంది :**

ప్రతి క్రైస్తవ విశ్వాసి దేవుడు నడిపించిన సంఘములో సభ్యత్వము కలిగి ఉండాలి. అన్ని స్థానిక సంఘాల సభ్యులు సార్వత్రిక సంఘమునకు చెంది, ప్రధానశిల్పి యేసుక్రీస్తు ద్వారా కట్టబడుతూ ఉంటారు. ప్రతి సభ్యుడు ఏదో ఒక బాధ్యత నిర్వర్తిస్తూ, నమ్మకంగా పనిచేయాలి. ఆలయాన్ని శుభ్రం చేసి సిద్ధపరచుట, వాహనాలు నడుపుట వంటి ఎన్నో విషయాలుంటాయి. "నా సంఘములో ఎటువంటి సేవా అవసరతలున్నాయి ? ఎక్కడ నేను పనిచేయగలను" అనే గుర్తింపు కలిగి ఉండాలి. నూతనంగా వచ్చేవారిని శ్రద్ధ తీసికొని పరిచయం చేసుకోవాలి. "కాబట్టి క్రీస్తు మిమ్మును చేర్చుకొనిన ప్రకారము దేవునికి మహిమ కలుగునట్లు మీరును ఒకనినొకడు చేర్చుకొనుడి" రోమా 15:7

క్రీస్తు ప్రభువు అమూల్యమును, సజీవమునైన రాయి. ఆయన యొద్దకు వచ్చిన మనము కూడా సజీవమైన రాళ్ళుగా ఉంటూ ఆధ్యాత్మిక ఆలయముగా కట్టబడుతున్నాము. పవిత్రమైన యాజకులుగా మన స్తుతులను, ప్రేమతో, మనం చేసే క్రియలను దేవునికి అర్పించుకుందాము. క్రీస్తు శరీరముగానున్న సంఘ అభివృద్ధిలో తోడ్పడుదాము. అనేకులకు ఆశీర్వాద కారకులమవుదాము.

– డా॥ డి. మెర్సీ సుజాత, ఓయు జోన్

('యేసుతో జీవితము' మాన్‌ఫ్రెడ్ రోస్‌లర్ ఆధారంగా)

# V.V. DAY

*Kindly observe V.V. Day in the third week of every month in EU and EGF to read, share and for prayer.*

- Editor

# Testimony

## సాక్ష్యం

నా పేరు దేవేందర్, మా స్వంత గ్రామం కామారెడ్డి జిల్లాలోని భవానిపేట్. మాది పెద్ద కుటుంబం మరియు హిందూ నేపథ్యం. బహుశ నేను 4వ తరగతిలో ఉన్నప్పుడు మా అమ్మ చర్చికి వెళ్ళడం ప్రారంభించింది. నేను కూడా అప్పుడప్పుడు చర్చికి అయిష్టంగానే వెళ్ళేవాడిని. 10వ తరగతి తర్వాత IIIT బాసరలో 6సం॥లు ఇంటిగ్రేటెడ్ కోర్సుకు ఎంపిక చేయబడ్డాను.

క్రొత్తగా ఏర్పడిన కాలేజిలో ప్రార్థనా సహవాసం కొరకు అందరం కలుసుకొనేవాళ్ళం. 2008లో ఒక సహోదరుడు తన క్యాంపు అనుభవాలు చెప్తూ యేసయ్య ఎవరో, పాపం అంటే ఏమిటో, దాని కొరకు ఆయన ఏం చేశాడో వివరించాడు. దాంతో అక్కడే నేను ప్రార్థించి, రక్షింపబడ్డాను. ఆ తర్వాత కొన్ని క్యాంపులకు హాజరవడం ద్వారా రక్షణ నిశ్చయతలోనికి వచ్చాను.

రక్షింపబడిన నాటి నుండి ఆయన సేవ పట్ల భారం ప్రభువు పెడుతూనే వచ్చాడు. 6సం॥ల కోర్సు తర్వాత ఖాళీ చేతులతో బయటకి వచ్చి, కొన్ని పోటీ పరీక్షల కొరకు సిద్ధపడి, ఎంతో ఆశ పెట్టుకొని కొన్నింటిలో విఫలమై చివరకు ప్రభువుపై ఆధారపడి ప్రార్థించినపుడు అ.కా. 26:18 ద్వారా మాట్లాడాడు. కొన్ని షరతులు కూడా ఇచ్చాడు. కొన్ని రోజుల తర్వాత ఎలాగైనా గవర్నమెంట్ ఉద్యోగం సంపాదించాలనే ఆశతో పోలీసు డిపార్టుమెంటు ఉద్యోగానికి దరఖాస్తు చేసి ఉద్యోగం సాధించాను. ఉద్యోగానికి ముందు 9 నెలల శిక్షణ కొరకు లెటర్ పంపారు. నేను ప్రభువును ఏమి చేయమంటావు అని ప్రార్థిస్తే 'ఎడారిలో సెలయేరు' అనుదిన వాక్యం ద్వారా "నీవు వెళ్ళి క్రమశిక్షణ నేర్చుకొమ్మని మాట్లాడితే అదే విధంగా కష్టమైనా వెళ్ళాను. శిక్షణ మధ్యలో చాలాసార్లు ప్రార్థిస్తూ ప్రభువు నాలో భారం వుంది, కాని నీవే పిలుస్తున్నావని నాకు ఋజువు చేయమని ప్రార్థిస్తే 2దిన 29:11 ద్వారా... తన పరిచర్య చేయుటకు యెహోవా మిమ్మును ఏర్పరచుకొనెను గనుక మీరు అశ్రద్ధ చేయవద్దని చెప్పాడు.

2018 ఫిబ్రవరిలో ఉద్యోగంలో జాయిన్ అయ్యి సుమారు 8నెలలు చేసి, దేవునికి లోబడటం కోసం ఉద్యోగం విడిచిపెట్టి పూర్తికాల పరిచర్య కొరకై బయటకు వచ్చాను. ఇదంత ఎన్నో ప్రశ్నలు ప్రభువు ముందు పెట్టి వాటికి జవాబు పొందుకొని చేశాను. ప్రస్తుతం గద్వాల్ జిల్లాలో గ్రాడ్యుయేట్ హెల్పర్‌గా జాయిన్ అయ్యాను. దయతో నాకోసం, పరిచర్య కోసం ప్రార్థించగలరు.

**– సహో. దేవేందర్,** గ్రాడ్యుయేట్ హెల్పర్, గద్వాల్

## వార్తలు


★ **ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బి.ఎస్సీ (హానర్స్) అగ్రికల్చర్ కోర్సు ఎన్.ఆర్.ఐ / ఎన్.ఆర్.ఐ. స్పాన్సర్డ్ కోటా ఆన్‌లైన్ దరఖాస్తు గడువును ఆగష్టు 29 వరకు పొడిగించినట్లు రిజిస్ట్రార్ ఎస్. సుధీర్ కుమార్ తెలిపారు.**

★ **భారతదేశం నుండి లండన్‌కు విద్యనభ్యసించేందుకు వెళ్ళే విద్యార్థుల సంఖ్య 2017-18 విద్యా సంవత్సరంలో 5,455 కాగా విద్యార్థులకు అత్యంత ఉత్తమమైన నగరంగా బ్రిటన్ రాజధాని లండన్ సిటి మొదటి స్థానంలో నిలిచింది.**

★ **14 ఏళ్ళ ప్రీతి సెయిలింగ్ రేస్‌లో విజేతగా నిలిచి దేశ వ్యాప్తంగా 131 మంది క్రీడాకారులను వెనక్కునెట్టి రెండు చాంపియన్ షిప్ ట్రోఫీలు, ఓవరాల్ ట్రోఫీ కూడా గెలుచుకుంది. ఈస్ట్ మారేడ్‌పల్లిలోని నల్లగుట్ట ప్రభుత్వ పాఠశాలలో ప్రీతి 10వ తరగతి చదువుతుంది.**

★ **137 ఏళ్ళ చరిత్ర గల యాషెస్ క్రికెట్ సిరీస్ ఇంగ్లాండు, ఆస్ట్రేలియా దేశాల మధ్య ఐదు టెస్టుల పరంపర ప్రారంభం కానుంది.**




**– సహో. కిరణ్ కుమార్,** గ్రాడ్యుయేట్ హెల్పర్, వరంగల్

పుస్తకము పేరు: **'ఆయన అడుగుల్లో'**
ప్రచురణ కర్తలు: యు.ఇ.యస్.ఐ పబ్లికేషన్ ట్రస్ట్
రచయిత : ప్రొఫెసర్ హెచ్. ఇనాక్ (స్వీయ చరిత్ర)
పేజీలు : 96
అనువాదం : డా. తాళ్ళూరి ప్రసాద్

**"దేవుని వాక్యాన్ని సంపూర్ణంగా విశ్వసిస్తూ, దానికి విధేయత చూపే ఒక ఆలోచనా పరుల సముదాయాన్ని ఇండియాలో దేవుడు తయారు చెయ్యాలి. దీనికోసం నేను ఎన్నోసార్లు ఆశతో, కన్నీటితో ప్రార్థించాను." – ప్రొఫెసర్. హెచ్. ఇనాక్**



కొండమీద ప్రసంగానికి తన జీవితాన్ని మలుచుకొని, అనారోగ్యం, ఒంటరితనం, నిరాశ వంటి సంక్షోభ సమయాలలో పరిశుద్ధాత్మ దేవుని స్పర్శను అనుభవించి, తన జీవితంలోని ప్రతి సన్నివేశంలో దేవునిపై ఆధారపడి, నశించి పోతున్న విద్యార్థులకు వాక్యసత్యాలను బోధించి రక్షణలోనికి నడిపించి, ఘనత నిమిత్తమైన పాత్రయై యుఇయస్ఐ ఆవిర్భావంలో దేవుడు వాడుకున్న మనిషి ఇనాక్.

నేను వ్యక్తిగతంగా ఈ పుస్తకం చదివి ఎన్నో విషయాలలో ప్రోత్సహించబడ్డాను. బైబిల్ అంతా దేవుని వాక్యం అని విశ్వసించి వ్యక్తిగత సువార్త ద్వారా అనేకులను ప్రభువు కోసం సంపాదించడం నన్ను అకర్షించింది. ప్రతి పరిస్థితిలో దేవుని మీద ఆధారపడే ఆయన జీవనశైలి, పరిశుద్ధాత్మ దేవుని ద్వారా బలపరచడం నన్ను ప్రోత్సాహపరిచాయి. ప్రతి విద్యార్థి, గ్రాడ్యుయేట్ తప్పక చదివి ఆత్మీయ మేలు పొందాలని కోరుచున్నాను.

ఈ పుస్తకం కొరకు సంప్రదించవలసిన చిరునామా : డిపార్ట్‌మెంట్ ఆఫ్ లిటరేచర్, యు.ఇ.యస్.ఐ. ఎ.పి. నంబూరు – 522508, గుంటూరు జిల్లా, ఆం.ప్ర

*You're Cordially Invited to....*

## UESI-TS State Level Treasurers Conference -2019

**What:** **TREASURERS CONFERENCE -2019**

**When: 4.00pm 1st Sept - 4.00pm 2nd Sept 2019**

**Where: UESI-TS Study Centre, Jinnaram**

**Why:** To know the prayer & Faith and Faithfulness of Treasurer
Our Faith Policy, In & Out of UESI-TS

**To whom:** Every EU & EGF Treasurer

Note: Please Encourage/Motivate your local EU/EGF Treasurer

**Pray...Prepare...Participate**

# Prayer is….

*For Abraham, prayer is worship*
*So he sat at the entrance of the tent and ran to meet the Lord*
***For Moses, prayer is listening to God***
*So he spent forty days and forty nights on the mountain*
***For Joshua, prayer is God's power***
*So the sun stood still and moon was motionless for a full day*
***For Gideon, prayer is getting answers from God***
*So he asked God to show him signs and trusted*
***For Hanna, prayer is pouring out the heart***
*So she was speechless before Jehovah*
***For Samuel, prayer is responding to God***
*So he listened carefully when God spoke*
***For David, prayer is taking delight in the Lord***
*So he compared his satisfaction with the rich food , marrow and fatness*
***For Solomon, prayer is seeking God's wisdom***
*So he received a discerning mind to make judicial decisions*
***For Jabez, prayer is seeking God's interference***
*So he prayed to greatly bless him and expand his territory*
***For Nehemiah, prayer is intercession for his people***
*So he sat abruptly,cried and mourned for several days*
***For Habakkuk, prayer is rejoicing in the Lord***
*So he said he will rejoice even if the sheep disappear*
***For Daniel, prayer is adoration***
*So he praised his righteousness and prayed to honor God's name*
***For Job, prayer is profound relief***
*So he understood his redeemer lives and will stand upon the earth*
***For Syrophoenician woman, prayer is humble supplication***
*So she compared herself to a dog*
***For a tax collector, prayer is confessing sins***
*So he lifted up his eyes to heaven saying God is merciful*
***For Apostle Paul, prayer is power of Christ***
*So he accepted God's grace is sufficient for him*
***For Lord Jesus Christ, prayer is glorifying the Lord***
*So he finished the work for which He was sent*

*G.Pravalika, M.Tech 2nd year, University college of Technology,OU, Hyderabad.*



# WOMEN IN MINISTRY

We have read several articles or books on the twelve disciples of Jesus Christ. Today we are going to study about twelve women who were involved in the ministry during the days of the Early Church.

As time and space does not permit, we will study in breif about these twelve women in the scriphures. They were co-workers with Apostle Paul in the ministry of Gospel.

Three women opened house churches (The only type of Church which were there in the first century) Chloe (I Cor 1:11), Nympha (Col 4:15) and Apphia (Philemon 2)

To this group we can add Lydia too who boldly identified herself with them by being baptized (Acts 16). She not only opened her heart to the Lord but also her home.

In Romans 16:6 and 12 we find Paul mentioning the names of four women - Mary, Tryphosa, Tryphena and Persis. He commends them for their toil and hard work in the ministry.

Paul had a word of appreciation for the services of Persis as he calls her "Persis the beloved".

The husband and wife team of Priscilla and Aquila is mentioned six times in the New Testament.

In Romans 16:3,4 in Acts 18:8 and in II Tim 4:19 Priscilla's name comes first suggesting that she was more distinguished than her husband in the ministry. This dedicated couple served so faithfully that they even risked their lives for Paul.

Two women namely Euodia and Syntyche make their appearance in the second and third verses of chapter four in the epistle of Philippians.

Coming back to Chapter 16 of the Book of Romans we find in the first two verses a woman by name Phoebe. She was a servant of God and was tender and affectionate towards the congregation in the Cenchreae.

These twelve women who figured here Chloe, Lydia, Nympha, Apphia, Mary, Tryphena, Tryphosa, Priscilla, Euodia, Syntheche and Phoebe provide clear evidence from Paul's letters that women did participate in the ministry.

1. **Chloe:** Informer about Church
2. **Nympha** : Open home for ministry
3. **Apphia** : Open home for ministry
4. **Lydia** : Worshipper of God
5. **Mary** : Hard Worker
6. **Persis** : Laboured much in the Lord
7. **Tryphena** : Worker in the Lord
8. **Tryphosa** : Worker in the Lord
9. **Priscilla** : Distinguished worker
10. **Euodia** : Laboured side by side
11. **Syntyche** : Laboured side by side
12. **Phoebe** : A messenger who delivered Paul's letter to Rome

**- Sis Elizabeth,**
Lady Staff, Rangareddy.




# ప్రార్థనాంశాలు

## ఆగష్టు 2019

**ఈస్ట్ తెలంగాణా**

రీజనల్ కో–ఆర్డినేటర్ – Bro. Venu
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: ఖమ్మం – సహో. దయాకర్
వరంగల్ – సహో. యం. అనీల్
స్టాఫ్: సహో. రాజేష్ దాసరి
స్టాఫ్ కో–ఆర్డినేటర్ సహో. ఎల్. శ్రీధర్
గ్రాడ్యుయేట్ హెల్పర్:సహో. కె. కిరణ్ కుమార్,

**ఎన్.ఐ.టి వరంగల్ :**

దర్శనం కలిగిన విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు మరియు స్టాఫ్‌ను బట్టి, గత సంవత్సర పరిచర్యలో దేవుని నడిపింపు, కమిటీ మెంబర్స్‌లో ఐక్యత మరియు అన్ని ప్రణాళికలను బట్టి స్తుతించండి.

ఈ విద్యాసంవత్సరంలో పరిచర్యలో దేవుని నడిపింపు, వార్షిక ప్రణాళిక , పరిచర్య యొక్క గోల్స్ మరియు ఆబ్జెక్టివ్స్ సాధించునట్లు, విదేశీ మరియు నార్త్ ఇండియా విద్యార్థుల కొరకు, ఫ్రెషర్స్‌ను ముందుగా రీచ్ అగునట్లు, సక్సెసర్స్‌ను ప్రిపేర్ చేయునట్లు, అర్థవంతమైన బైబిల్ స్టడీస్, ఎమ్.పి.సిలు మరియు కమిటీ మీటింగ్‌ల కొరకు, పర్సనల్ ఇవాంజెలిజం మరియు పర్సనల్ మెంటరింగ్ పై ఎక్కువ ఫోకస్ చేయునట్లు, ఒకరితో ఒకరు ఆలోచనలు పంచుకొని ప్రార్థించునట్లు, పాటలు పాడుటలో ఇంప్రూవ్ అగునట్లు, ఎక్కువ మంది విద్యార్థులలో మరియు గ్రాడ్యుయేట్లలో దర్శనం పెంపొందించబడునట్లు ప్రార్థించండి.

**వరంగల్ :** గత సంవత్సర పరిచర్యలో దేవుని నమ్మకత్వాన్ని బట్టి, నూతన ఇయు మరియు ఇజియఫ్ కమిటీలకై స్తుతించండి.

ఈ విద్యాసంవత్సరంలో పరిచర్య కొరకు, 6 ఇబియస్ మరియు 10 బిబియస్‌ల కొరకు, గాస్పల్ ఈవెనింగ్స్ మరియు ఫాలోఅప్స్ కొరకు, ఆగష్టు 18న పర్సనల్ ఇవాంజిలిజం వర్క్‌షాప్ కొరకు, సిస్టర్ ప్రశాంతి సుఖప్రసవం కొరకు, పయనీరింగ్ ప్లేసెస్‌ను రీచ్ అగునట్లు ప్రార్థించండి.

**ఖమ్మం :**

రీజనల్ స్టాఫ్ బ్రదర్ రాజేష్ పాల్వంచ మరియు భద్రాచలం విజిట్, సత్తుపల్లి ఇ – క్యాంప్, ఖమ్మం డిస్ట్రిక్ట్ ప్రేయర్ కాన్ఫెరెన్స్ ప్లానింగ్ బట్టి స్తుతించండి. జూలై 26 న కారేపల్లి స్టూడెంట్స్ గాస్పల్ ఈవెనింగ్ కొరకు, జూలై 27,28న సత్తుపల్లి ఇ క్యాంప్ కొరకు, జూలై 28 న భద్రాచలం ఇనాగ్యురల్ ప్రోగ్రాం నిమిత్తం ప్రార్థించండి.

**కొత్తగూడెం :** జరిగిన ఫెలోషిప్ రిట్రీట్‌ను బట్టి స్తుతించండి. ఇయు, ఇజియఫ్ కమిటి కొరకు, సిస్టర్ శ్లాఘిని సి.యం.సి. వెల్లూరు నందు చికిత్స కొరకు ప్రార్థించండి.

**భద్రాచలం :** మణుగూరు స్టూడెంట్స్ హాస్టల్ భద్రాచలంకు మారడం బట్టి స్తుతించండి.

ఇయు ఇజిఎఫ్ కమిటీల కొరకు ప్రార్థించండి.

**పాల్వంచ :**

ఇజిఎఫ్ బైబిల్ స్టడీ స్టార్ట్ అగుటను బట్టి స్తుతించండి.

**సత్తుపల్లి :**

ఇజిఎఫ్ కమిటీని బట్టి స్తుతించండి.

నూతన విద్యార్థుల కొరకు ప్రార్థించండి.

**మధిర :**

పరిచర్య ప్రారంభించబడునట్లు ప్రార్థించండి.

**కారేపల్లి :**

జరిగిన గాస్పల్ ఈవెనింగ్ బట్టి స్తుతించండి. ఫాలోఅప్ కొరకు మరియు గ్రాడ్యుయేట్ల కొరకు ప్రార్థించండి.

**నార్త్ తెలంగాణా**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: అదిలాబాద్ – సహో. లూథర్ కింగ్
కరీంనగర్ – సహో. డి. రాము
స్టాఫ్: కరీంనగర్ – సహో. ఎన్. మోహన్

**కరీంనగర్ :**

ఆగస్టు 10, 12న జరుగనున్న ఇవాంజెలిస్టిక్ క్యాంప్‌కు స్పీకర్స్, డెలిగేట్స్, మరియు వెన్యు కొరకు, పెద్దపల్లి డివిజన్ ఇన్‌చార్జ్ బ్రదర్ వంశీ కరీంనగర్ ట్రాన్స్‌ఫర్ అగుటచే అక్కడ పరిచర్యకు సరియైన వ్యక్తి కొరకు, జిల్లా అంతటా ఇబియస్‌లు సరిగా జరుగునట్లు, బ్రదర్ రాము ఆరోగ్యం మరియు పరిచర్యను, కుటుంబాన్ని బాలెన్స్ చేసికొనునట్లు, డిస్ట్రిక్ట్ కమిటీ మెంబర్స్ మరియు గర్ల్స్ మినిస్ట్రీ గ్రోత్ నిమిత్తం ప్రార్థించండి.

**వెస్ట్ తెలంగాణా**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. జి. మహారాజ్
మెదక్ – సహో. పి. నరేంద్ర
స్టాఫ్: కామారెడ్డి – సహో. కె. రవికుమార్
సంగారెడ్డి – సహో. సి. హెచ్. ప్రభాకర్
గ్రాడ్యుయేట్ హెల్పర్ సహో. డి. సుధాకర్

**నిజామాబాద్ జోన్ 1 :**

జూన్ లో జరిగిన ఎల్‌టి క్యాంప్, కొనసాగుచున్న ఇబియస్, బిబియస్‌ల కొరకు, ఇయు సహవాసం కొరకు ఒక రూమ్ దేవుడు అనుగ్రహించినందుకు, జరిగిన కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంను బట్టి స్తుతించండి.

ఎల్.టి.సి. అటెండ్ అయిన విద్యార్థులు ఆత్మలో బలపడునట్లు, బైబిల్ స్టడీస్ కొనసాగించబడునట్లు, నూతన కమిటీ నిమిత్తం, సీనియర్ విద్యార్థులు బైబిల్ స్టడీస్ తీసుకొనునట్లుగా ప్రార్థించండి.

**సెంట్రల్ తెలంగాణా**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. వై సత్యవేలు
రంగారెడ్డి – సహో. సి. శ్రీకాంత్
స్టాఫ్: హైదరాబాద్ – సహో. కె. గాబ్రియేల్
రంగారెడ్డి – సహో. జి. సందీప్
స్టాఫ్‌కో–ఆర్డినేటర్స్: వికారాబాద్ – సహో. సి హెచ్. నాగరాజు
రంగారెడ్డి – సహోదరి ఎలిజబెత్ సొలోమోన్
హైదరాబాద్ – సహో. రాజ్ కుమార్
యు.ఇ.యస్.ఐ–టి.యస్ స్టేట్ ఆఫీస్ – సహో. నెహెమ్యా
గ్రాడ్యుయేట్ హెల్పర్స్: రంగారెడ్డి
సహో. బి. రామకృష్ణ, హైదరాబాద్

**అమీర్ పేట్ జోన్ :**

గత సంవత్సరమంతా జరిగిన పరిచర్య, జరిగిన ఇనాగ్యురల్, ఎస్.ఆర్ నగర్‌లో జరిగిన మొదటి గాస్పల్ ప్రోగ్రాంకు అటెండ్ అయిన (45 బాయ్స్ మరియు 7 గర్ల్స్) వారి నిమిత్తం, ఈ సంవత్సరం ఇయు కమిటీ బట్టి స్తుతించండి.

ఇయు ఇజియఫ్ ల వార్షిక ప్రణాళిక, అప్ కమింగ్ గాస్పల్ ప్రోగ్రామ్స్, సంతానం కొరకై ఎదురుచూస్తున్న బ్రదర్ మస్తాన్, సిస్టర్ ముంతాజ్ కుటుంబం కొరకు, నిరుద్యోగులుగా ఉన్నవారి కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహాల నిమిత్తం ప్రార్థించండి.

**హైటెక్ సిటీ ఇజియఫ్ :**

ఇప్పటి వరకు దేవుడు నడిపిస్తున్న విధానం బట్టి, యాడ్ అయిన ఇజియఫ్ మెంబర్స్‌ను బట్టి, నూతనంగా ఏర్పాటైన ఇజియఫ్ కమిటీని బట్టి స్తుతించండి.

నూతన గ్రాడ్యుయేట్ కుటుంబాల కొరకు, యంగ్ గ్రాడ్యుయేట్లు చురుకుగా పరిచర్యలో పాల్గొనునట్లు, హైటెక్ సిటీ పరిధిలో నూతన స్టూడెంట్ కాంటాక్ట్స్ కొరకు, మంత్లీ ప్రేయర్ వాక్స్ మరియు ఫాస్టింగ్ ప్రేయర్ కంటిన్యూ అగునట్లు, ఇజియఫ్ మంత్లీ కాంట్రిబ్యూషన్, యంగ్ గ్రాడ్యుయేట్ల సెటిల్మెంట్, జెమీమా వివాహం, రమ్య సిస్టర్ ఇన్ లా సుఖప్రసవం మరియు సిస్టర్ వివాహం కొరకు ప్రార్థించండి.

**కూకట్ పల్లి జోన్:**

గత విద్యా సంవత్సరం అంతా ప్రభువు కృపను బట్టి జరిగిన పరిచర్య కొరకు, క్రొత్తగా ఏర్పడిన ఇయు, ఇజియఫ్ కమిటీలను బట్టి, సహో. శామ్యూల్, సహోదరి నిర్మల కుటుంబానికి దేవుడు అనుగ్రహించిన కుమారుణ్ణి బట్టి, 7/7 రోజున జరిగిన జోనల్ మహిళా గ్రాడ్యుయేట్స్ కూడిక, గత సంవత్సరం అంతా సహో. సందీప్ యొక్క ఫలభరితమైన పరిచర్యను బట్టి స్తుతించండి.

నూతన విద్యాసంవత్సరం అంతా ప్రభువు యొక్క నడిపింపు కొరకు, కమిటీలు ప్రభువు పై ఆధారపడి, ప్రభువు యొక్క చిత్తం చేయులాగున, ఈ నెలలో జరుగ బోవు ఇనాగ్యురల్, కమిటీ మెంబర్స్ ఓరియంటేషన్ మరియు ఇయర్ ప్లాన్ ప్రిపేర్ చేయుటకు ప్రభువు కృప కొరకు, బైబిల్ స్టడీస్ తిరిగి ప్రారంభించబడలాగున, శ్రీ చైతన్య కాలేజీ బైబిల్ స్టడీస్‌లలో ప్రభువును అంగీకరించిన విద్యార్థులు పరిచర్యకు అటాచ్ అగునట్లు, క్రొత్తగా డి.ఆర్.కె మరియు వి.ఎన్.ఆర్. ఇంజనీరింగ్ కాలేజీల్లో బైబిల్ స్టడీస్ ప్రారంభించబడులాగున, సహో డి. అనిల్ కుమార్ గారి

తండ్రి శ్రీ కృష్ణారావు గారి ఆరోగ్యం కోసం, తండ్రిని కోల్పోయిన సహోదరి బీనా శ్రీధర్ గారి కుటుంబ ఆదరణ కొరకు, సహో జాన్ పాల్, సహోదరి కెజియా పాల్ గారి కుమారుడు డేనియల్ వివాహం జరిగింది. వారు దేవుని రాజ్యవ్యాప్తికై జీవించులాగున, సహో. సందీప్ యొక్క ఫల భరితమైన పరిచర్య కోసం ప్రార్థించండి.

**ఓయు జోన్ :**

సహో. సునీల్ కుమార్ యు.ఇ.యస్.ఐ. – టియస్ ప్రెసిడెంట్‌గా నియమించబడినందులకు మరియు ఆపరేషన్ విజయవంతంగా జరిగినందులకు, విద్యార్థులందరి ఎగ్జామ్స్ ముగిసినందుకు, దేవుని కృపలో గత సంవత్సరం పరిచర్య, అర్థవంతంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి, జులై 29న జరిగిన ఇనాగ్యురల్ మరియు ఇవాంజెలిజం డే కొరకు స్తుతించండి.

సహో. సునీల్ కుమార్ ఆరోగ్య విషయంలో త్వరగా కోలుకొనునట్లు, నూతన ఇయు ఇజియఫ్ కమిటీల కొరకు, ఈ సంవత్సరం పరిచర్య, జాన్సన్ శామ్యూల్ తల్లిగారి ఆరోగ్యం కోలుకొనునట్లు, ఓయు జోన్‌లోని నూతన విద్యార్థుల కొరకు మరియు సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహం మరియు సెటిల్మెంట్ నిమిత్తం ప్రార్థించండి.

**బోయిన్‌పల్లి జోన్ :**

జరిగిన ఇనాగ్యురల్ ప్రోగ్రాంను బట్టి, సహోదరుడు కృష్ణయ్య బయోగ్రఫీ 'క్రొత్త ప్రపంచంలోకి క్రొత్త జీవితం' ఆవిష్కరించినందులకు, జరిగిన ఇయు, ఇజియఫ్ కమిటీ మీటింగ్, బోయిన్‌పల్లి జోన్‌కు నూతనముగా వచ్చిన బ్రదర్ రాజేష్ కుటుంబమును బట్టి స్తుతించండి.

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న సహో. యాకోబు యొక్క తండ్రి గారి ఆరోగ్యం కొరకు, వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న సిద్ధార్థ యొక్క తల్లిగారి కొరకు, బ్రదర్ తిలక్ అమెరికా పర్యటన మరియు ఆరోగ్యం, ప్రయాణం కొరకు, బ్రదర్ కృష్ణయ్య యూకే ప్రయాణం, ఆరోగ్యం, అక్కడ చేయుచున్న పరిచర్యలో దేవుడు కృప చూపించు లాగున, బ్రదర్ సాల్మన్ రాజు గారి తల్లి గారి ఆరోగ్యం కొరకు, ప్రేయర్ వాక్స్ కొరకు ప్రార్థించండి.

**హయత్ నగర్ :**

సిస్టర్ సంధ్య సుఖప్రసవం కొరకు, పెండింగ్ శాలరీ కొరకు, సిస్టర్ స్నేహ హైదరబాద్‌కు ట్రాన్స్‌ఫర్ అగునట్లు, పిల్లల కొరకు, బ్రదర్ రంగారావు కుటుంబం ఇజియఫ్‌కు రెగ్యులర్‌గా అటెండ్ అగునట్లు, సిస్టర్ రత్న గవర్నమెంట్ జాబ్, పెండింగ్ శాలరీ కొరకు, చిల్డ్రన్ ఎడ్యుకేషన్ నిమిత్తము, ఎస్.సి గర్ల్స్ హాస్టల్‌లో బైబిల్ స్టడీస్ నిమిత్తం ప్రార్థించండి.

**సనత్ నగర్ :**

జులై 13 న జరిగిన గాస్పల్ ఈవెనింగ్, జూన్ 26 న జరిగిన సి.ఎం.ఒ.పి, బ్రదర్ ప్రభాకర్‌కు దేవుడు అనుగ్రహించిన కుమార్తె కొరకు, బ్రదర్ జోసఫ్ అభిలాష్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్, బ్రదర్ మహేష్‌కు ఫైనల్ ఇయర్‌లో వచ్చిన మంచి రిజల్ట్‌ను బట్టి స్తుతించండి

ఈ విద్యాసంవత్సరంలో వార్షిక ప్రణాళిక, అవుట్ రీచ్ కాలేజీలు సి.ఐ.టి.డి., ఐ.టి.ఐ., ఆగస్టులో జరుగనున్న ఇవాంజెలిస్టిక్ క్యాంప్, నూతనంగా యాడ్ అయిన విద్యార్థుల ఫాలోఅప్, నూతన ఇయు, ఇజియఫ్ కమిటీల కొరకు, ప్రేయర్ వాక్స్‌కు అందరు గ్రాడ్యుయేట్లు, స్టూడెంట్స్ అటెండ్ అగునట్లు, నేచర్ క్యూర్ బైబిల్ స్టడీకి బ్రదర్ రాహుల్, ప్రణీత్, బ్రదర్ చైతన్య, బ్రదర్ సాయి, బ్రదర్ అఖిల్, బ్రదర్ అర్జున్ అటెండ్ అగునట్లు, నేచర్ క్యూర్ గర్ల్స్ బైబిల్ స్టడీ రీస్టార్ట్ అగునట్లు ప్రార్థించండి.

**కోఠి జోన్ :**

క్రమంగా మరియు అర్థవంతంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, బ్రదర్ కిరణ్ వరంగల్ గ్రాడ్యుయేట్ హెల్పర్‌గా జాయిన్ అయినందులకు, విజయవంతంగా జరిగిన ప్రేయర్ వీక్ మరియు ఇనాగ్యురల్ బట్టి స్తుతించండి.

కోఠి వుమెన్స్ కాలేజీ బైబిల్ స్టడీస్ రీస్టార్ట్ అగునట్లు, ప్రణాళిక ప్రకారంగా ప్రేయర్ వాక్స్ కలిగియుండునట్లు, బ్రదర్ రమణ, సిస్టర్ అమల కుమార్తె జోఆన్ ఆరోగ్యం కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్ల సెటిల్మెంట్ మరియు ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**హెచ్.సి.యు జోన్ :**

ఎగ్జామ్స్ లో దేవుడు సహాయం చేసి మంచి రిజల్ట్స్ ఇచ్చినందులకు, పిజి మరియు పిహెచ్.డి కోర్సులలో మన విద్యార్థులు కొందరు సెలెక్ట్ అగుటను బట్టి స్తుతించండి.

ఈ విద్యాసంవత్సరంలో పరిచర్య, నూతన విద్యార్థులు బైబిల్ స్టడీస్‌కు అటాచ్ అగునట్లు ప్రార్థించండి.

**దిల్‌షుక్ నగర్ :**

స్టేట్, నేషన్‌కు క్రమంగా కాంట్రిబ్యూషన్ పంపించుటకు, జరిగిన ఇనాగ్యురల్ ప్రోగ్రాం, మొట్ట మొదటి ఇయు కమిటీ ఫార్మ్ అయినందులకు, న్యూ సింగిల్ గ్రాడ్యుయేట్లు యాడ్ అగుటను బట్టి స్తుతించండి.

స్టాఫ్ కోఆర్డినేటర్ బ్రదర్ రాజకుమార్ మినిస్ట్రీ

మరియు ఆరోగ్యం కొరకు, ఇయు బైబిల్ స్టడీస్ స్టార్ట్ అగునట్లు, బ్రదర్ జాకబ్ కంటి కాటరాక్ట్ నుండి త్వరగా రికవర్ అగునట్లు, స్టూడెంట్స్ సెమిస్టర్ ఎగ్జామ్స్ రిజల్ట్స్ కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్ల ఆత్మీయ ఎదుగుదల కొరకు, దేవుని చిత్తములో వివాహం,జాబ్స్ కొరకు ప్రార్థించండి.

**సికింద్రాబాద్ :** పరిచర్యలో దేవుని నడిపింపు, నమ్మకత్వాన్ని బట్టి, నూతన ఇయు కమిటీ, జరిగిన ఇనాగ్యురల్ ప్రోగ్రాం, సి.యం.ఒ.పి, గైడ్ కాలేజీలో న్యూ కాంటాక్ట్స్ బట్టి స్తుతించండి.

వార్షిక ప్రణాళిక, మైక్రో ప్రేయర్ సెల్స్, స్టూడెంట్స్ ఇనీషియేటివ్ కొరకు, అర్థవంతమైన బైబిల్ స్టడీస్, స్టూడెంట్స్ స్పిరిచ్యువల్ గ్రోత్, సిస్టర్ క్రిస్టీనా ప్రమోషన్, 29న జరుగనున్న బ్రదర్ విష్ణు వివాహం, బ్రదర్ శ్రీనివాస్ కుటుంబం మరియు తల్లిదండ్రుల రక్షణ, సిస్టర్ విజయకుమారి ఆరోగ్యం, బ్రదర్ స్టాన్లీ సెటిల్మెంట్, ఆత్మీయ ఎదుగుదల, సిస్టర్ సునీల మహబూబాబాద్ నుండి హైదరాబాద్ ట్రాన్స్ఫర్ కొరకు ప్రార్థించండి.

**వికారాబాద్ :** డిగ్రీ స్టూడెంట్స్‌కు దేవుడు వారి సెమిస్టర్ ఎగ్జామ్స్‌లో మంచి ఫలితాలను ఇచ్చిన దాన్ని బట్టి, బిబియస్ మరియు ఇజియఫ్ క్రమంగా జరుగుచున్నందులకు, వికారాబాద్ పరిచర్యలో దేవుని కృపను బట్టి స్తుతించండి.

ఆగస్ట్ 7$^{th}$న జరుగబోయే గాస్పల్ ఈవెనింగ్ కొరకు, తమ్ముడు నందుకు వాళ్ళ యజమాన్యం జీతం సకాలంలో ఇచ్చేటట్లు, వికారాబాద్‌లో నూతన విద్యార్థి పరిచయాలు కొరకు ప్రార్థించండి.

**బిహెచ్ఇయల్ :** సహో. మణికంఠ, సహో. కమలాకర్ కుటుంబాలను దేవుడు సంతానముతో ఆశీర్వదించినందులకు, ఇనాగ్యులర్ మీటింగ్, కమిటి మెంబర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం, క్రమంగా అర్థవంతంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్ నిమిత్తం దేవుని స్తుతించండి.

ఆగస్టులో జరుగుతున్న ఈ క్యాంపు సిద్ధపాటు కోసం, సహోదరి నిస్సీ క్షేమకరమైన ప్రసవం కొరకు, ప్రేయర్ వాక్స్ ద్వారా కొంతమంది విద్యార్థులు కలుసుకొనుటకు, అర్థవంతమైన, క్రమమైన బైబిల్ స్టడీస్ మరియు మైక్రో ప్రేయర్ సెల్స్ కోసం ప్రార్థించండి.

**సౌత్ తెలంగాణా**
రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. సి.హెచ్. రాబర్ట్
మహబూబ్‌నగర్ – సహో. వెంకస్వామి
స్టాఫ్: మహబూబ్‌నగర్ – సహో. ఓబులేసు
నల్గొండ – యన్. శ్రీనివాస్
గ్రాడ్యుయేట్ హెల్పర్:–సహో. జి. దేవేందర్, గద్వాల్

**నల్గొండ :** విజయవంతంగా జరిగిన ప్రేయర్ వాక్ మరియు ప్రేయర్ వీక్, అర్థవంతంగా జరిగిన డిస్ట్రిక్ట్ ప్రేయర్ కాన్ఫెరెన్స్, ఇనాగ్యురల్ ప్రోగ్రాం, ఇవాంజెలిజం రిట్రీట్, కమిటీ ఓరియంటేషన్ ప్రోగ్రాంలు దేవుని కృపలో జరుగుటను బట్టి స్తుతించండి.

అనేక సమస్యలను ఎదుర్కొంటున్న మహాత్మా గాంధీ యూనివర్సిటీలో పరిచర్య కొరకు, ఎన్.జి కాలేజ్ మరియు ఉమెన్స్ డిగ్రీ కాలేజ్‌లో పరిచర్య, బ్రదర్ సుధాకర్ జీతంలో పెంపుదల కొరకు, స్టాఫ్, విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్ల ఆత్మీయ ఎదుగుదల మరియు పరిచర్యను బాలెన్స్ చేసుకొనునట్లు, ఎస్‌టి హాస్టల్ హైదరాబాద్ రోడ్ నుండి మిర్యాలగూడ రోడ్‌కు మార్చబడుట వలన సమస్యగా ఉన్న ఇబియస్, బిబియస్‌లకు సరి అయిన వెన్యు కొరకు ప్రార్థించండి.

జరిగిన ఇనాగ్యురల్ ప్రోగ్రాం, బ్రదర్ పంత్ నూతనంగా ఇజియఫ్‌కు యాడ్ అగుటను బట్టి, సిస్టర్ మమత సోమయ్యకు దేవుడు అనుగ్రహించిన కుమారుని కొరకు మరియు సిస్టర్ రాణి జగదీష్‌కు దేవుడు ఇచ్చిన కుమార్తెను బట్టి స్తుతించండి.

ప్రీ మెచ్యూర్ బేబీగా ఉన్న సిస్టర్ రాణి జగదీష్ కుమార్తె కాపుదల కొరకు, జరగనున్న గాస్పల్ ఈవెనింగ్, బిలీవింగ్ స్టూడెంట్స్ పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు ప్రార్థించండి.

**కోదాడ :**

ప్రేయర్ వాక్స్, సి.యం.ఓ.పి, ఇనాగ్యురల్ కొరకై, చక్కగా జరుగుచున్న ఇబియస్, బిబియస్, ఎంపిసి ల కొరకై, సిస్టర్ మహిమకు వచ్చిన జాబ్, బ్రదర్ నాయుడు బాబు యుజిసి క్వాలిఫై అయినందుకు, ఎం.జె.బి.సిలో సిస్టర్ మనోహరికి వచ్చిన సీట్ బట్టి స్తుతించండి.

బ్రదర్ జోసఫ్, బ్రదర్ జోయల్ వివాహం కొరకు, లోకల్ స్టూడెంట్స్ విన్ అగునట్లు, స్టూడెంట్స్ స్పిరిచ్యువల్ గ్రోత్, బ్రదర్ రవి తల్లిగారి ఆరోగ్యం, నార్త్ ఇండియన్ స్టూడెంట్స్ హిందీ బైబిల్ స్టడీ కొరకు, ఆగస్టులో జరగనున్న ఇసికి విద్యార్థులు అవైలబుల్‌గా ఉండునట్లు, బ్రదర్ రమేష్ బాబు తల్లి గారి ఆరోగ్యం కొరకు, సిస్టర్ అరుణ డిపార్ట్‌మెంట్ టెస్ట్ పాస్ అయినందులకు, బ్రదర్ సంజీవ రావు, సిస్టర్ త్రివేణిలకు ప్రభుత్వ ఉద్యోగం నిమిత్తం ప్రార్థించండి.

**సంగారెడ్డి :**

ఆగష్టు 9 నుండి 11 వరకు జరిగే ఈ క్యాంపు కోసం, 3న జరిగే గాస్పెల్ ఈవినింగ్ కోసం, ఇబియస్, బిబియస్ క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.



– కథానిక

# చర్చిలో ఇయు సండే

ఈ రోజు కంబైన్డ్ గ్యాదరింగ్... రవి అన్న మరీ మరీ చెప్పిండు. మర్చిపోకని చుట్టుపక్కల కాలేజీల నుండి ఇ.యు. స్టూడెంట్స్‌తో పాటు ఇ.జి.ఎఫ్ అన్నలు అక్కలు అందరూ వస్తారు అక్కడ ఫెలోషిప్‌ను ఎంజాయి చేయడం, కమిటీలో ముందే నిర్ణయించిన విషయాలు డిస్కస్ చేయడం ఉంటుంది. అందరూ వేరు వేరు కాలేజెస్, వేరు వేరు గ్రూప్స్, వేరు వేరు ఊర్లు. అయినా అందరిది ఒకటే ధ్యేయం. “నశించిపోతున్న విద్యార్థులకు సువార్త ప్రకటించి వారిని క్రీస్తు కొరకు నాయకులుగా చేయడం. ఇది చాలా గమ్మత్తయిన విషయం నాకు. లోకంలోని స్టూడెంట్స్ తీరు ఒకలా ఉంటే ఇక్కడికొచ్చే స్టూడెంట్స్ అలగ్‌గా ఉంటారు. అమ్మాయిలు, అబ్బాయిలు ఒకరినొకరు అన్నాచెల్లెల్లలానే పలకరించుకుంటారు. దేవుని పనిని తమ సొంత పనిలాగే చేస్తారు. అచ్చం నాలాగే స్టూడెంట్స్‌గా ఉండి యేసు క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించి, ఇ.యులో యాక్టివ్‌గా ఉన్నవారే అందరూ. ఇలా ఆలోచిస్తూ టైం చూసుకొనే సరికి ఐదవుతూ ఉంది. అన్నలు, అక్కలు మిగతా స్టూడెంట్స్‌ను కలవడం చాలా హ్యాపీ నాకు, టైం అయ్యేసరికి ఆగమాగంగా రెడీ అయ్యి హాస్టల్ నుండి బయటపడి త్వరగానే అన్న వాళ్ళింటికి చేరుకున్నా. మా యూనివర్సిటీకిదగ్గరలోనే అన్న వాళ్ళిల్లు ఉండటం మా స్టూడెంట్స్ అందరికీ అనుకూలం.

అక్కడ అందరం ఎంతో సంతోషంగా ఒకరినొకరు పలకరించుకున్నాం. “మరల కట్టుటకు పూనుకొందాం రండి” అన్న చెప్పిన వాక్యం నాలో ఉత్సాహాన్ని రేకెత్తించింది. మేము డిస్కస్ చేసుకున్న విషయాల్లో “ఇయు సండే” నాకు కొత్త విషయం. సీనియర్ గ్రాడ్యుయేట్ అన్న ఈ విషయం లేవనెత్తిండు. అందరూ దాని గురించి ప్రోగ్రాం తయారు చేస్తుంటే ముందుగాల సమజ్ కాకున్నా తర్వాత సమజయింది. ఇ.యు. స్టూడెంట్స్, ఇ.జి.ఎఫ్ మెంబర్స్ అటెండయ్యే ప్రక్కనున్న చర్చిల ఇయు సండే అని. వీలయితే అందరినీ రమ్మన్నాడు రవి అన్న. ఎప్పటిలాగే నాకు మరీ మరీ సెప్పిండు మర్చిపోకని.

ఆదారం పొద్దుగాల్నే లేచి తయారయ్యా. చర్చిలో ఇయు వాళ్ళ ఇన్‌వాల్వ్‌మెంట్ ఎలా ఉంటుందో చూడాలని మనసులో తహ తహ. చర్చికి వెళ్ళిన తర్వాత చూస్తే ఇంకేముంది ? అందరూ మనోళ్లే. వచ్చిన వాళ్ళని విష్ చేస్తూ చురుగ్గా అన్ని పనులు చూస్తున్నారు. ఆరాధన ప్రారంభము అవగానే పాస్టర్ గారు మైక్ తీసుకొని మనమందరము నిర్ణయించి ప్రార్థించినట్లుగానే ఈ ఆదివారపు ఆరాధనలో ‘ఇయు సండే’ నిర్వహిస్తున్నాం. మన సంఘ సభ్యులు, పెద్దలు, ట్రెజరర్ గారైన రవి గారిని ఈ ఆరాధనను నడిపించాల్సిందిగా కోరుతున్నానంటూ రవి అన్నను ఆహ్వానించి మైకు అందజేశాడు.

రవి అన్న ఆ సమయంలో బైబిల్ స్టడీస్ తీసుకొనే అన్నలాగా లేదు, సంఘాన్ని నడిపే సంఘ కాపరి లెక్కనే ఎంతో బాగా డీల్ చేసిండు. ఇయు క్వయిర్ గ్రూప్ వాళ్ళు ముందే ప్రాక్టీసు చేశారేమో ? లేక వాళ్ళకు ముందే ఆ పాటలన్నీ వచ్చేమో ? తెలీదు గాని సంఘ పాటలకు ప్రాధాన్యతనిస్తూ, ‘విద్యార్థి గీతావళి’ పాటలు కూడా పాడారు. తర్వాత ఒక కొరియోగ్రఫీ చేశారు. ఆ సంఘముతో పరిచయమున్న ఒక స్టాఫ్ అన్న యుఇయస్ఐ పరిచర్యను,

చరిత్రను ఎంతో బాగా విశదీకరించారు. ప్రొజెక్టర్ ద్వారా విజన్, మిషన్, ఉద్దేశ్యాలు, సిద్ధాంతాలు తెలియజేశాడు.

తర్వాత ఒక ఇయు స్టూడెంట్ విద్యార్థి పరిచర్య ద్వారా తను ప్రభువును ఎలా అంగీకరించాడో తన సాక్ష్యం ద్వారా పంచుకున్నాడు. ప్రతి ఈవెంట్ ఎంతో ఆసక్తికరంగా వింటున్న. ఎంతో అద్భుతంగా జరుగుతున్నది అనిపించింది. ఇంకో గ్రాడ్యుయేట్ అన్న 30ని॥లు వాక్యపరిచర్య చేసాడు. సంఘాన్ని ప్రోత్సహిస్తూ, చేయాల్సిన పనిని గుర్తు చేస్తూ చేసిన ప్రసంగం.... హ్యాట్సాఫ్ వాక్యానికి ముందు అగ్రికల్చర్ స్టూడెంట్స్ వేసిన స్కిట్ అదిరింది. పాస్టర్ గారు, ఇయు వాళ్ళు తమ సంఘానికి, సంఘ కార్యక్రమాలకు ఎంతగా తోడ్పడుతున్నారో చెప్పగానే బీరిపోయి విన్నా. తర్వాత రవి అన్న లేచి ముగింపు ప్రార్థన చేశాడు. సంఘ సభ్యులందరి కొరకు ప్రార్థించాడు అచ్చం పాస్టర్ గారి లెక్కనే. తర్వాత మరో గ్రాడ్యుయేట్ అన్న సంఘకాపరికి, పెద్దలకు కొన్ని జ్ఞాపికలు అందజేసారు. ఆరాధన అయిపోగానే అందరూ వచ్చి ఇజిఎఫ్ అన్నలు స్పాన్సర్ చేసిన స్నాక్స్ అందిస్తూ ఇయు స్టూడెంట్స్ సంఘ సభ్యులకు యుఇయస్ఐ పరిచర్య పత్రికలు, విద్యార్థి వెలుగు, క్యాంపస్ లింక్, అందుబాటులో ఉంచారు. ఇవన్నీ మొదటి నుండి ఒకటి కూడా మిస్సవ్వకుండా గమనిస్తున్న నాకు జవాబు దొరికింది. స్థానిక సంఘానికి, సార్వత్రిక సంఘానికి ఎంత ప్రాధాన్యత ఇవ్వాలో రవి అన్నను అడిగి తెలుసుకొనే అవసరం లేకుండానే. అందరికీ వీడ్కోలు చెపుతూ ఆనందంగా హాస్టల్ దారి పట్టా.

**– సహోదరి. శ్యామల కృపారావు,**
ఎ.జి. జోన్.



– జీవితగాథ

# సంఘ సంస్కర్త మరియు వేదాంతి

## – జాన్ కాల్విన్

**(1509-1564)**

"క్రీస్తు సువార్తను,బోధను తిరస్కరించడానికి ప్రజలు ఎంత గట్టి తీర్మానం తీసుకుంటారో, దైవ సేవకులు, అంతే గట్టిగా తృష్ణ, ఆకాంక్షలతో, పట్టువిడవకుండా మరియు తమ శక్తి వంచన లేకుండా ఎంతో జాగ్రత్తగా సాతాను దాడులను నిర్వీర్యం చేస్తూ సత్యసువార్తను ప్రకటించాలి"

సంఘ సంస్కరణ మార్టిన్ లూథర్ యొక్క ప్రొటెస్టెంట్ ఉద్యమం నుండే ఆరంభం కాలేదు. అతడు దాని కొరకై ఎక్కువ కృషి చేసినప్పటికీ ఫ్రాన్స్ కు చెందిన జాక్విస్ లేఫెవెర్ (Jacques Lefevre), స్విట్జర్లాండ్‌కు చెందిన జ్వింగ్లీ (Zwingli) అంతకు ముందునుండే సత్యసువార్తను వెలుగులోనికి తెచ్చుటకు ఎంతో కృషి చేశారు. ఈ రెండు దేశాలలో కాల్విన్ ద్వారా మతోద్ధారణ ప్రారంభమయ్యింది. కాల్వినిజం మరియు లూథరనిజం అనే రెండు ఉద్యమాలు సంఘమును పునరుజ్జీవింప జేసాయి. వారు నూతన నిబంధన ఆధారంగా సంఘాన్ని లేఖన సత్యాలలో నడచునట్లు ప్రోత్సహించబడ్డారు. 1519లో జ్వింగ్లీ తన బోధనలలో రోమన్ కాథలిక్ సిద్ధాంతాలు వారి కార్యకలాపాలను విమర్శిస్తూ చేసిన ప్రసంగాలతో స్విట్జర్లాండ్‌లో మతోద్ధారణకు పునాది వేశాడు. అతడు జూరిచ్ కేంద్రంగా సువార్తను ప్రకటించాలని ప్రయత్నిస్తుండగా 1531లో చంపబడ్డాడు. జ్వింగ్లి మరణం తరువాత జెనీవా లోని కాల్విన్‌కు నాయకత్వం అప్పగింపబడింది. బైబిల్ బోధలను ఆధారంగా అతడు చేసిన సిద్ధాంతపరమైన పరిపాలనా విధానం నేటికీ అనేక సంఘాలను అన్వయించబడుచున్నది.

**బాల్యము, విద్యాభ్యాసము :**

కాల్విన్ ఫ్రెంచ్ దేశస్థుడు. పారిస్ నగరానికి ఈశాన్యంగా పురాతన దేవాలయాల నగరంగా ప్రసిద్ధి చెందిన నోయాన్ (Noyan) నందు జన్మించాడు. అతని తండ్రి గెరాడ్ కాల్విన్ దేవాలయములో కోశాధికారిగా పనిచేసేవాడు. అతడు బిషప్‌కు కార్యదర్శిగా నియమించబడ్డాడు. అతనికి తన కుమారుడు సంఘములో ముఖ్యస్థానంలో ఉండాలనే గొప్ప ఆశయం ఉండేది. 12 ఏళ్ల వయస్సులో కాల్విన్ సంఘము యొక్క స్కాలర్షిప్‌తో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించాడు. 14 ఏళ్ల వయస్సులో పారిస్ కు ఉన్నత విద్యకై పంపబడ్డాడు. అక్కడ లాటిన్ భాషలో ప్రావీణ్యం సంపాదించాడు. రెండు సంవత్సరాల తరువాత ప్రఖ్యాతిగాంచిన మాంటేగ్ కాలేజీ (College Montaigue) నందు చేరాడు. మధ్యకాలపు పద్ధతులకు అక్కడ ఎంతో ప్రాముఖ్యత ఉండేది. ప్రాతః కాలమున 4 గంటలకే లేచి ఆరాధనతో ప్రారంభించి రాత్రి 8 గంటలవరకు పఠనాన్ని పూర్తి చేసి విశ్రమించాలి. గట్టి పరుపులు, మితమైన ఆహారం మరియు శిక్షించుటకు కొరడా దెబ్బలు అక్కడ అమలులో ఉండేవి. ఆ కళాశాల ప్రిన్సిపాల్ మతోద్ధారణ సంబంధమైన ఆలోచనలకు బద్ధ శత్రువు. కాల్విన్ సంఘ పితరులచే రచింపబడిన అనేక గ్రంథాలు ముఖ్యంగా పరిశుద్ధుడైన అగస్టీన్ రచించిన అనేక గ్రంథాలను చదివాడు. తరువాతి దినాలలో అవి అతనిని ఎంతో ప్రభావితం చేసాయి.

న్యాయవాద వృత్తిలో ఉంటే ఎక్కువ ధనాన్ని ఆర్జించవచ్చనే ఉద్దేశముతో అతని తండ్రి కాల్విన్‌ని ఓర్లీన్స్ యూనివర్సిటీకి పంపాడు. 1533లో డాక్టరేట్ అందుకున్న కాల్విన్‌ను మానవతావాదము మరియు లూథరన్ సంబంధమైన కార్యక్రమాలు ఆకర్షించాయి.

**మారిన జీవితం, లేఖనాల ప్రభావం :**

ఏ సందర్భంలో కాల్విన్ తన మార్పును అనుభవించాడో ఎవరికీ సరిగా తెలియదు. కాని అతడు సువార్తలను పరిశోధించి స్థిరమైన అభిప్రాయాన్ని ఏర్పరచుకున్నాడు. 1558 లో తాను రచించిన కీర్తనల గ్రంథం వ్యాఖ్యానాలలో కాల్విన్ ఈవిధంగా రచించాడు. "నేను చాల మొండిగా పోప్ యొక్క మూఢనమ్మకాలకు

ఇచ్చివేయబడ్డాను కాని ఆయన (దేవుడు) క్షణంలో మార్పును నా హృదయంలో తెచ్చి దానిని బోధించే విధంగా నన్ను చేశాడు". అతడు 1553 నుండి సువార్త ప్రకటించడం ఆరంభించి తన అభిప్రాయాలను అనేక స్థలాలలో ప్రకటిస్తూ 1533లో బేసిల్ అనే స్థలములో స్థిరపడి తన లేఖన పరిశోధనలను కొనసాగించాడు.

సిద్ధాంతపరమైన ప్రాథమిక గ్రంథాన్ని రచించాలని కాల్విన్ ఆశించాడు. కాని ఫ్రాన్స్ లో హింసాకాండ చోటు చేసుకోవడం వలన అతడు మతోద్ధారణను సమర్థించే చక్కని గ్రంథాన్ని రచించాడు. 1536 లో తాను రచించిన 'Institutes of the christian religion' ను ప్రచురించాడు. సంస్కరింపబడిన బోధనలతో కూడిన మొదటి గ్రంథము ఇదే. దీనిని the master piece of protestant theology అని కూడా అభివర్ణిస్తారు. అపొస్తలుల పరిచర్య ద్వారా ఏవిధంగా మొదటి సంఘము యొక్క విశ్వాసులు బలపరచబడినారో ఈ గ్రంథం వివరిస్తుంది. మొదటి ప్రచురణ లాటిన్ భాషలో తరువాత ఐరోపా లోని అన్ని భాషలలోనికి ఈ గ్రంథం అనువదించబడింది.

**జెనీవా నగరంలో పరిచర్య, వ్యతిరేకత :**

కాల్విన్ ఆ తరువాత జెనీవా నగరానికి వెళ్లి అక్కడ విలియం ఫారెల్ అను వ్యక్తిని కలిసాడు. ఫారెల్ తో కలిసి ప్రొటెస్టెంట్ ఉద్యమ వ్యాప్తిలో పాల్గొన్నాడు. ప్రజల జీవన విధానంలో, నైతికంగా మార్పులు తెచ్చుటకు వారు ఎంతో కృషి చేసారు. 1530 నుండి 1538 మధ్యలో కాల్విన్ విశ్వాసానికి సంబంధించిన వ్యాసాల పట్టికను తయారుచేసి క్రొత్త నిబంధన ఆధారంగా ప్రజలకు బోధించసాగాడు. దేవుని వాక్య ప్రకారంగా జీవించనట్లయితే సంఘ సభ్యులను కూడా బహిష్కరించాలని అతడు సూచించాడు. అతని పరిచర్య అంతటిలో సంఘ క్రమశిక్షణకు ప్రముఖ స్థానం ఉండేది. పాపపు ఒప్పుకోలు లేకుండా ప్రభురాత్రి భోజన ఆరాధనలో పాల్గొన కూడదని కట్టడి చేశాడు. కాని అక్కడి సంఘ ఆలోచనాసభ వారు మాత్రం ఫారెల్ మరియు కాల్విన్ ఇరువురూ పట్టణాన్ని విడిచి వెళ్ళాల్సిందిగా కోరారు.

అక్కడి నుండి కాల్విన్ స్ట్రాస్ బర్గ్ లో పరిచర్య చేయుటకై ఆహ్వానించబడ్డాడు. అక్కడ ఒక బోధకునిగా మరియు గురువుగా పనిచేశాడు. తాను రచించిన 'Institutes of the christian religion' గ్రంథాన్ని మరియొకసారి ముద్రించి ప్రచురించాడు. మరియు ఆరాధనలలో కీర్తనలను పాడుటను కూడా ప్రవేశపెట్టాడు.

జెనీవాలోని ఆలోచనాసభ సభ్యులు కాల్విన్ యొక్క విధానాలు సరైనవని గుర్తించి ఆయనను తిరిగి రావలసినదిగా విజ్ఞప్తి చేసారు. జెనీవాకు తిరిగి వచ్చిన తరువాత కాల్విన్ ఆ నగరాన్ని 'దేవుని పట్టణం'గా మార్చివేయాలని సూచించాడు. సంఘాన్ని క్రొత్త నిబంధన ఆధారంగా రూపుదిద్దాడు. సంఘము మరియు ప్రభుత్వము రెండూ దేవుని ఆధీనములో ఉండి పనిచేయాలని బోధించాడు. ఇరువురూ ఒకరికొకరు సహాయము చేసుకున్నప్పటికీ ఆధ్యాత్మిక విషయాలు మరియు ప్రభుత్వ పనులు ఎవరికి వారే స్వతంత్రంగా చేసుకోవాలని సూచించాడు.


1541 లో కాల్విన్ 'Ecclesiastical ordinances' అను గ్రంథములో సంఘాన్ని ఏవిధంగా పరిపాలించాలో వివరించాడు. పరిశుద్ధమైన పరిచర్యలో పరిచారకులుగా తయారు చేయబడడానికి, పాస్టర్లుగా నియమింపబడి నిలకడగా పనిచేయడానికి, పట్టణ కౌన్సిల్‌చే ఎన్నుకోబడి పెద్దలుగా నుండువారు నైతిక విలువలు కలిగి ప్రవర్తించునట్లు, సంఘ క్రమశిక్షణ సక్రమంగా జరిగే రీతిలో దేవునికి మహిమకరంగా అది తయారు చేయబడింది. సంఘములో దేవుని వాక్య ఆధారము చేసికొనిన దానిని తప్ప మరిదేనిని ప్రవేశపెట్టరాదని కౌన్సిల్ సభ్యులు తీర్మానించారు.

కాల్విన్ యొక్క నిర్ణయాలను మైఖేల్ సర్వేటస్ (Michel Servetus) అనే స్పెయిన్ దేశపు వైద్యుడు ఎంతో విమర్శించాడు. అతడు త్రిత్వమును నిరాకరించి క్రీస్తుకు గల నిజమైన దైవత్వమును వివరిస్తూ గ్రంథాలు రచించాడు. అతడు కాల్విన్‌ను కూడా తన వాదనలతో సవాలు చేయాలని ప్రయత్నించాడు. 1553లో అతడు అరెస్ట్ చేయబడ్డాడు. అతని బోధనలను దేవదూషణగా ఎంచి కౌన్సిల్ వారు అతనిని సజీవంగా దహనం చేయాలనే శిక్షను విధించింది. ఆ తీర్పు విధానాన్ని సవరించాలని కాల్విన్ ప్రయత్నించాడు.

**కాల్విన్ బోధల విశిష్టత :**

కాల్విన్ జెనీవాలో పరిచర్య చేసి ప్రొటెస్టెంట్ విధానాలు నాటబడునట్లు సెయింట్ పీటర్స్ కేథడ్రల్‌లో అనేక ప్రసంగాల ద్వారా మరియు అనుదిన బోధనల ద్వారా 24 సంవత్సరాలు ప్రయాస పడ్డాడు. 1559లో జెనీవా అకాడమీని స్థాపించాడు. అది యూరప్ అంతటా ఉన్న వేదాంత విద్య నభ్యసించే విద్యార్థులను ఆకర్షించింది. అతడు ఇతర ప్రొటెస్టెంట్ గ్రూపులకు చెందిన కార్యకలాపాలలో కూడా పాల్గొనేవాడు. అతడు అనేక రచనలను, బైబిల్ వ్యాఖ్యాన గ్రంథాలను, మతోద్ధారణకు చెందిన సిద్ధాంతాలను వివరించే గ్రంథాలను రచించాడు.

Continue...page 25




# సామూహిక బైబిల్ పఠనము (GBS)

**ఇవాంజెలిస్టిక్ బైబిల్ స్టడీ (EBS)**

## మార్కు 2 : 1-12

Similar Passages : మత్తయి 9:1-6, లూకా 5:17-26

**ఉద్దేశము (Purpose) :** యేసుకు పాపములు క్షమించు అధికారము గలదని విద్యార్థులు తెలిసికొని ఆయన యందు విశ్వాసముంచుటకు వారిని ప్రోత్సహించుట.

నేపథ్యము (సందర్భము) Background (Context) :

మార్కు 1:21-28 యేసు చేసిన బోధలు, అద్భుత కార్యాలు కపెర్నహూములో మరియు ఇతర ప్రాంతములలో వ్యాపించాయి. అనేక మంది ఆయన యొద్దకు వచ్చేవారు. మత పెద్దలకు యేసుకున్న అధికారము పెద్ద సమస్యగా మారింది. యేసుకున్న (అసలైన దేవుని కుమారునికి ఉండవలసిన) అధికారము - పాపములను క్షమించుటను యేసు వివరించు సందర్భము.

వాక్యవిభజన (Division of the Passage) :

1. 2:1-5 - Declaration of forgiveness
   - క్షమాపణను ప్రకటించడము
2. 2:6-7- Digression of the teachers of the Law - శాస్త్రులకు అభ్యంతరం
3. 2:8-12- Demonstration of Jesus' authority - యేసు అధికారాన్ని ఋజువు చేయడము

**1. ఈ వాక్యభాగములో జరిగిన సంఘటన ఏమిటి? ఎక్కడ జరిగింది?**

జ : స్వస్థత కలిగింది మరియు పాపములు క్షమించబడినవి. కపెర్నహూము - ఇశ్రాయేలు దేశము, ఒక చిన్న ఇంటిలో జరిగింది.

**2. ఈ వాక్య భాగములో ఉన్న వ్యక్తులెవరు? వ్యక్తుల భిన్న వ్యక్తిత్వాలను వివరించు?**

జ : యేసు - వాక్యమును బోధిస్తున్నారు, కపెర్నహూముకు రెండవసారి వచ్చారు, పక్షవాయువు గల వ్యక్తి యొక్క స్నేహితుల విశ్వాసాన్ని గమనించాడు. అక్కడున్న పెద్దల సందేహాలను గ్రహించి వాటిని తీర్చాడు, పాపములను క్షమించాడు, ఆ వ్యక్తిని స్వస్థపరిచాడు.

**అనేక మంది ప్రజలు -**

యేసు బోధిస్తున్న విషయాలను వినుచున్నారు, పాపములను క్షమించే మరియు పాపములను క్షమించే యేసు యొక్క అధికారమును చూసి ఆశ్చర్య పడినారు, దేవుని మహిమ పరిచారు.

**స్నేహితులు :**

యేసు వద్దకు అతనిని తీసికొని వచ్చారు, శ్రమపడి ఇంటి కప్పును తీయించి యేసు వద్దకు అతనిని దింపారు, యేసు నందు విశ్వాసముంచారు.

**పక్షవాయువు గల మనుష్యుడు :**

పాపములో ఉన్న వాడు, నడుచుటకు శక్తి లేని వాడు.

**పెద్దలు / శాస్త్రులు :**

దేవుని విషయాలలో మరియు మానవుని జీవితాల విషయాలలో అనుభవజ్ఞులు, అయినప్పటికి యేసును సరిగా అర్థము చేసికోలేకపోయారు.

**4. ఆ వ్యక్తిని యేసు స్వస్థ పరచడానికి బదులు పాపక్షమాపణ గురించి ఎందుకు మాట్లాడుతున్నాడు?**

జ : యేసుకు మానవుని కున్న అత్యవసర విషయాలు మరియు అంతరంగ సమస్యలు తెలుసు, వాటినుండి విడిపించడానికి ఆయనెంతో ఇష్టపడతారు. అతడు పాపములో ఉన్నాడు, అతనికి పాప క్షమాపణ అవసరం. శారీరక స్వస్థత కంటే క్షమాపణ ముఖ్యము.

**5. శాస్త్రుల సందేహం ఏమిటి ? వారికి యేసు ఇచ్చిన వివరణ ఏమిటి ?**

జ : దేవుడే పాపములను క్షమించే వాడు. వారు యేసును దేవునిగా గుర్తించలేదు. యేసును కేవలము ఒక మనిషి గానే చూసారు కాని ఆయన పాపములనుండి మానవులను

రక్షించడానికి వచ్చాడని గ్రహించలేదు.

యేసు తనకు భూమి మీద పాపములను క్షమించే అధికారము గలదని వారికి వివరించాడు.

**6. యేసు ఆ వ్యక్తికి ఇచ్చిన పరిష్కారము ఏమిటి ? అది అతనిలో ఎలాంటి మార్పులను కలిగించింది ? (శారీరక, మానసిక)**

జ : పాపములు క్షమించబడినాయి, గొప్ప సంతోషము కలిగింది, అందరు చూస్తుండగా లేచి నడిచి పోయాడు.

**7. ఈ సంఘటనను బట్టి యేసు విషయములో నీకు తెలియని క్రొత్త విషయాలేమిటి?**

జ : అనేక మంది ప్రజలను ఆకర్షించాడు, అందరిని అంగీకరించాడు, ఆయన దేవుడు గనుక మన పాపములను క్షమించే అధికారము గలవాడు. పాపములో ఉన్న వారిని విడిపించి సంతోషాన్ని ఇస్తాడు. ఆయన మాటలను వినాలనుకొను (ప్రజలు) వారికి బోధిస్తాడు. తన యందు ఇష్టపడి, విశ్వాసముంచేవారిని (స్నేహితులు) అభినందిస్తాడు. తన విషయములో సందేహాలు ఉన్న వారి సందేహాలను తీరుస్తాడు. పాపములో మరియు అంతరంగ సమస్యలు గల వారిని క్షమిస్తాడు.

**9. నీవు ఒక వేళ స్నేహితులలో ఒకడివి అయితే యేసు విషయములో ఎలా స్పందిస్తావు?**

**10. యేసు వద్దకు నీవొస్తే యేసు నిన్నెలా treat చేస్తాడని అనుకొంటున్నావు?**

### The big story/Truth for the group ?

యేసు పాపములను క్షమించే అధికారము గలవాడు.

అందరి విషయములో యేసు మంచిగా స్పందిస్తాడు.

### An action that they can take in the next two or three days?

- యేసు మాటలు ఇంకా వినవచ్చు.
- యేసు తో మాట్లాడ వచ్చు. ఎవ్వరికి చెప్పలేని అంతరంగ విషయాలు యేసుతో చెప్పుకోవచ్చు.
- యేసు గురించి ఇంకా క్రొత్త విషయాలు నేర్చుకోవచ్చు.
- మన పాపములను క్షమించమని యేసును అడగవచ్చు.

**అదనపు ప్రశ్నలు :**

- ఎందుకు అంత మంది జన సమూహము యేసు దగ్గరకు వస్తున్నారు?
- వేరే వారి విశ్వాసము నాకు రక్షణ తెస్తుందా?
- తన దగ్గరకు స్వస్థత కొరకు వచ్చిన ప్రతి ఒక్కరి విషయములో ఇలాగే పాపాలను యేసు క్షమించారా?
- యేసు నిజముగా దేవుడే అయితే తన సొంత ప్రజలకు ఎందుకు అర్థము కాలేదు ?
- స్వస్థత చేసింది యేసు గదా, ప్రజలెందుకు దేవుని మహిమ పరిచారు ?
- మనుష్య కుమారుడు అనగానేమి?

**– సహో. కె. రవికుమార్,** స్టాఫ్

కామారెడ్డి.

### సంఘ సంస్కర్త మరియు వేదాంతి – జాన్ కాల్విన్

మార్టిన్ లూథర్ వలె, బైబిల్ మాత్రమే విశ్వాసాన్ని ఇవ్వగల ఏకైక సాధనమనీ అతడు నమ్మాడు. దేవుని యొక్క సార్వభౌమాధికారాన్ని విశ్వసించాడు. అతడు రక్షణ మనకు విశ్వాసము ద్వారా మరియు దేవుని కృప ద్వారానే అనుగ్రహింపబడునని బోధించాడు. రక్షణ ముందుగానే నిర్ణయింపబడెననియు మరియు దేవుని ఎన్నిక ప్రణాళికా సిద్ధాంతాలను బోధించేవాడు. కానీ ప్రభురాత్రి భోజన విషయమై అతడు లూథర్ తో విభేదించాడు. ప్రభు సంస్కారము క్రీస్తునందు ఆత్మీయముగా నిలిచియుండుట అని కాల్విన్ విశ్వసించాడు.

**ముగింపు :**

1558లో కాల్విన్ తీవ్రమైన జ్వరంతో పీడింపబడ్డాడు. అతడు తన మరణానికి ముందే తన రచన 'Institutes'ని పున:శ్చరణ చేసి ముద్రించాడు. కాల్విన్ 1564 మే 27 న తన 54 వ ఏట మృతి చెందాడు. కాల్విన్ ద్వారా మార్చబడిన జెనీవా ప్రొటెస్టెంట్ ఉద్యమానికి ఒక బలమైన శక్తిగా రూపుదిద్దుకొంది. దాని ప్రభావము ఆ పట్టణాన్ని దాటి దూర స్థలాలను తాకింది. ఫ్రెంచ్‌కి చెందిన హగ్నాట్స్ (Huguonots) తమకు తాముగా కాల్విన్ నమ్మకాలను ఆధారం చేసికొని సంఘముగా ఏర్పడ్డారు. 1662 లో హాలండ్ కాల్వినిజమ్‌ను ప్రభుత్వ మతముగా స్వీకరించింది. కాల్వినిజమ్ యూరప్ అంతటా మాత్రమేకాక కొందరు పరిశుద్ధులు వలసలు ఏర్పరచుకొనుట ద్వారా అమెరికా దేశంలో కూడా వ్యాప్తిచెందింది.

(పై వ్యాసము జెఫరీ హాంక్స్ రచించిన '70 గ్రేట్ క్రిస్టియన్స్ – చేంజింగ్ ది వరల్డ్' అను పుస్తకము మరియు ఇంటర్నెట్ వనరుల ఆధారంగా సేకరించబడింది.)

**– సిస్టర్ రూత్ వినయ్,** రంగారెడ్డి జిల్లా,

ముఖాముఖి

# చర్చ్ రిలేషన్స్ సెల్, సెక్రటరీ గారితో

## సహో. బి. హనోక్ ఆనంద్,



**వి.వి. :** ఈ విద్యా సంవత్సరంలో 'చర్చ్ రిలేషన్స్ సెల్' నుండి మీరు చేయబోవు కార్యక్రమాల గూర్చి వివరిస్తారా ?

**సహో. బి. హనోక్ ఆనంద్ :** ఈ విద్యా సంవత్సరంలో పాస్టర్స్ ఎక్విప్పర్ ప్రోగ్రాం రాష్ట్ర, రీజనల్, జిల్లా స్థాయిలో మరియు స్థానికముగా కూడా జరపాలని ప్రణాళికా రచన చేస్తున్నాము. రాష్ట్రంలోని ప్రతి స్థలములో ఇయు సండే నిర్వహించాలని, ఆ కార్యక్రమములో ఇయు పరిచయపత్రిక (బ్రోచర్) అందించి విద్యార్థి పరిచర్యపై అవగాహన కల్పించాలని ఏర్పాట్లు చేస్తున్నాము. స్థానిక ఇ.జి.ఎఫ్ బైబిల్ స్టడీస్‌లో కూడా 'చర్చ్ రిలేషన్స్' పై బైబిల్ స్టడీ జరిగే విధముగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము.

**వి.వి. :** యు.ఇ.యస్.ఐ పరిచర్య ద్వారా రక్షింపబడి సంఘాలలో పనిచేసే సంఘ కాపరులకు, స్వచ్ఛందంగా ప్రారంభించి సంఘాలకు కాపరులుగా ఉన్నవారు, క్రైస్తవ సంస్థలలో పనిచేస్తున్న వారి వివరాలు మీ వద్ద ఉన్నాయా? సేకరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయా ?

**సహో. బి. హనోక్ ఆనంద్ :** కొంత సమాచారం మా వద్ద ఉంది. ఈ విద్యా సంవత్సరంలో రీజనల్, జిల్లా కో ఆర్డినేటర్ల సహాయ సహకారంతో పూర్తి సమాచారం సేకరించుటకు ప్రయత్నిస్తాం.

**వి.వి. :** యుఇయస్ఐ పరిచర్యలో చురుకుగా పాల్గొంటూ సంఘం పట్ల ఒక గ్రాడ్యుయేట్ వైఖరి ఎలా ఉండాలి ?

**సహో. బి. హనోక్ ఆనంద్ :** యుఇయస్ఐ పరిచర్యలో చురుకుగా పాల్గొంటున్న గ్రాడ్యుయేట్ సంఘమును ఎప్పుడూ నిర్లక్ష్యము చేయకూడదు. స్థానిక సంఘ కాపరికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించాలి.

**వి.వి. :** సంఘాన్ని అశ్రద్ధ చేసే వాతావరణాన్ని యుఇయస్ఐలో మీరు గమనించారా ? అలాంటి పరిస్థితి ఉంటే ఎలాంటి చర్యలు తీసుకోవచ్చు ?

**సహో. బి. హనోక్ ఆనంద్ :**

కొంతమటుకు గమనించాము. నివారణగా ప్రతి ఇయు, ఇజిఎఫ్ వారు ఆదివారం తప్పకుండా వారి వారి సంఘాలకు వెళ్ళి దేవుని ఆరాధించునట్లుగా, ప్రాముఖ్యమైన ఇయు, ఇజిఎఫ్ కార్యక్రమములు తప్పని పరిస్థితులలో ఆదివారం జరుపవలసి వచ్చినప్పుడు సంఘారాధనలో పాల్గొని మధ్యాహ్నం నుండి ఏర్పాటు చేసుకొనునట్లు ప్రోత్సాహించుచున్నాము.

**వి.వి. :** తెలంగాణా రాష్ట్రంలో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సంఘానికి యుఇయస్ఐ పరిచర్య నుండి భద్రత లేక సహకారం అవసరమైతే మీరెలా స్పందిస్తారు ?

**సహో. బి. హనోక్ ఆనంద్ :** మొదటిగా యుఇయస్ఐ ఎలాంటి డినామినేషన్ భేదం లేకుండా అన్ని సంఘాల కొరకు ప్రార్థిస్తుంది. సంఘ భద్రత, సహకారం విషయంలో యుఇయస్ఐ ముందుంటుంది. దైవిక క్రమంలో, వాక్యానుసారంగా భద్రత, సహకారం అందిస్తుంది.

**వి.వి. :** యుఇయస్ఐ పరిచర్య ద్వారా ఏర్పాటు చేయు కార్యక్రమాలు ప్రస్తుతం సంఘం కూడా ఏర్పాటుచేస్తుంది. (ఉదా. శిష్యత్వపు, నాయకత్వపు శిబిరాలు) యుఇయస్ఐ పరిచర్య యొక్క విశిష్టత, ప్రత్యేకత ఎలా పెంపొందించుకోవాలి ?

**సహో. బి. హనోక్ ఆనంద్ :** నేటి సామాజిక మాధ్యమాల ఆకర్షణకు లోనై భవిష్యత్తును గురించిన ఆందోళన, ఆత్మన్యూనతా భావంతో కృంగిపోయి తోటి స్నేహితుల ఒత్తిడికి గురైన విద్యార్థులకు అనుగుణంగా నూతన పంథాలో వాక్య వివరణ ద్వారా స్పష్టమైన సువార్తను అందించి వారున్న సమస్యల నుండి విడుదల పొందుటకు ప్రోత్సాహించాలి. అర్థవంతమైన, ప్రభావవంతమైన, వాక్య బోధన జరగాలి. మారుతున్న కాలానికి మారని వాక్యాన్ని 'విద్యార్థి గిన్నె'లో (Student cup) అందించాలి. బోధనా విధానం నూతనత్వాన్ని సంతరించుకోవాలి. శ్రావ్యమైన సంగీతాన్ని వినిపించే సామర్థ్యం పెంపొందించుకోవాలి.

**వి.వి. :** ఇవ్వడం (giving) విషయంలో యుఇయస్ఐ పరిచర్య,

మన సంఘం రెండు చోట్ల ప్రత్యేక ఆర్థిక అవసరం ఉన్నప్పుడు మన ప్రాధాన్యతలు ఏ విధంగా ఉండాలో తెలియజేస్తారా ?

**సహెూ. బి. హనోక్ ఆనంద్ :** స్థానిక సంఘానికి, యుఇయస్ఐ పరిచర్యకు విధిగా ఇవ్వాలి, రెండు చోట్ల ప్రత్యేక ఆర్థిక అవసరం ఉన్నప్పుడు భార్యభర్తలు ఇరువురు కలిసి ఆలోచించి ప్రార్థనా పూర్వకంగా నిర్ణయం తీసుకొని ఇవ్వడంలో ఎప్పుడూ సంకోచించరాదు. (మలాకి 3:10)

**వి.వి. :** 'ఇయు సండే' యాంత్రికంగా కాక ప్రత్యేకమైన రీతిలో ఎలా నిర్వహిస్తే బాగుంటుందో తెల్పుతారా ?

**సహెూ. బి. హనోక్ ఆనంద్ :** యుఇయస్ఐ గురించి ఉపోద్ఘాతం 15 ని॥లు మించి ఉండకూడదు. స్థానిక, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే పరిచర్యను ప్రొజక్టర్ సహాయంతో వివరించాలి. 'A man who walked with God' ప్రొ. ఇనాక్ గారి జీవిత చరిత్రను చూపించవచ్చు. స్థానిక ఇయు స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్‌ను పరిచయం చేయాలి. బుక్‌స్టాల్ నిర్వహించి యుఇయస్ఐ ప్రచురించిన పుస్తకాలనుఅందించవచ్చు.

**వి.వి. :** సంఘానికి హాజరగు విషయంలో ఎలాంటి క్రమశిక్షణా విధానం పాటిస్తే బాగుంటుంది ?

**సహెూ. బి. హనోక్ ఆనంద్ :** క్రమంగా, సమయానికి హాజరుకావాలి. ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదు.

**వి.వి. :** సంఘానికి ఎలాంటి ప్రోత్సాహం యుఇయస్ఐ నుండి ఉండాలని కోరుకుంటున్నారు ?

**సహెూ. బి. హనోక్ ఆనంద్ :** ప్రతి గ్రాడ్యుయేట్ సంఘ కార్యక్రమాలలో బాధ్యతాయుతముగా, చురుకుగా పాల్గొంటూ దేవుడు ఇచ్చిన తలాంతులను సంఘంలో ఉపయోగిస్తూ వాక్య పరిచర్యలోను, పాటలు పాడడంలోనూ, పరిపాలనా సంబంధమైన విషయాలలోనూ సంఘానికి చేయూతనివ్వాలి.

**వి.వి. :** విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు – అందరూ ఒకే సంఘానికి వెళ్ళాలా, లేక అన్నీ సంఘాలలో (వాక్యానుసార బోధ ఉన్న) మన ప్రాతిధ్యం ఉండాలా ? మీ స్పందన ఏమిటి ?

**సహెూ. బి. హనోక్ ఆనంద్ :** విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు అందరూ ఒకే సంఘానికి వెళ్ళాలన్న నియమమేమీ లేదు. ప్రార్థనా పూర్వకముగా వాక్యానుసారమైన బోధ ఉన్న సంఘానికి వెళ్ళాలి. అన్నీ సంఘాలతో యుఇయస్ఐకి సత్సంబంధాలు కలిగియుండుటకు వాక్యానుసారమైన బోధ కలిగిన అన్నీ సంఘాలలో మన ప్రాతినిధ్యం ఉండడం ఎంతైనా మంచిది.

**వి.వి. :** మా పాఠకులకు సంఘ ప్రాధాన్యత గూర్చి అమూల్యమైన విషయాలు తెలిపి నందులకు మా ధన్యవాదములు.

(**సహెూ. బి. హనోక్ ఆనంద్** గారు నిజామాబాద్ ఇ.జి.ఎఫ్ సభ్యులు, మరియు చర్చ్ రిలేషన్స్ సెల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.)




**నేర్పుము దేవా...!!!**

నీ మనసుకు నచ్చే వాడిగా ఉండాలని ఉంది కాని ఉండలేక పోతున్న
నీ మనసుకు నచ్చే వాడిగా నీ ఇష్టము చేయ నేర్పుము దేవా..!!

నీలా ఇతరులను ప్రేమించడం కంటే నన్ను నేను ప్రేమిచకుండా ఉండలేకపోతున్న
నీలాంటి స్వార్ధంలేని ప్రేమతో ఇతరులను ప్రేమించడం నేర్పుము దేవా..!!

నీలాంటి పవిత్రమైన జీవితం జీవించాలని ఉంది కాని పాపం చేయకుండా ఉండలేకపోతున్నా
నీలా పరిశుద్ధమైన జీవితం జీవించుట నేర్పుము దేవా..!!

నీలాంటి తగింపు జీవితం ఉండాలని ఉంది కాని తగింపులేని జీవితం ఉండలేకపోతుంది
నీలాంటి తగింపు స్వభావం నేర్పుము దేవా..!!

నీలా పట్టు విడువక ప్రార్ధదించాలని ఉంది కాని ప్రార్ధనే పట్టనటుగా ఉంటున్న
నీలా ప్రార్ధించుట నేర్పుము దేవా..!!

నీలా తప్పు లేకపోయినా శ్రమను ఇష్టంతో భరించాలని ఉంది కాని ఉండలేకపోతున్న
నీలా శ్రమలను ఇష్టంతో భరించే జీవితాన్ని నేర్పుము దేవా..!!

నీలా సమాధానం కలిగి ఉండాలని ఉంది కాని ఉండలేకపోతున్న సమాధానం లేని సంశేపు జీవితాన్ని
జీవిస్తున్న నీలా సమాధానంతో జీవించ నేర్పుము దేవా..!!

అయ్యా..! నీ వాడ నంటూ మీలో ఎదగలేక పోతున్నా... నీలా జీవించ నేర్పుము దేవా.....!!!


P.Chidananda
Warangal-Eu

– కవిత

# విజ్ఞాపన ప్రార్థన
## – విశ్వాసి హృదయ స్పందన

వజ్రం కంటే శ్రేష్టమైనది
వెలకట్టలేనంత విలువైనది
విరుద్ధతను వంచి, వ్యర్థతను విడిచి
విరిగి నలిగిన హృదయంతో
విడువక, ఎడతెగక విన్నవించేదే విజ్ఞాపన ప్రార్థన
సంపూర్ణ భక్తియు, మాన్యతయు కలిగి
నెమ్మదిగాను సుఖముగాను బ్రదుకు నిమిత్తము
మనుష్యులందరికొరకు, రాజులు అధికారుల కొరకు
విజ్ఞాపనలు యాచనలు చేయాలని హెచ్చరింపబడ్డాము కదా!
మీరు నాకొరకు దేవునికి చేయు ప్రార్థనలయందు
నాతో కలిసి పోరాడాలని బ్రతిమాలుతున్న పౌలు,
నీ ఆత్మ వర్థిల్లుచున్న ప్రకారము అన్ని విషయములలో వర్థిల్లుచు
సౌఖ్యముగా ఉండాలనే యోహాను మనకు మాదిరి కారా?
నీవు లోకములోనుండి వారిని తీసికొనిపొమ్మని
నేను ప్రార్థించుటలేదు కానీ, దుష్టుని నుండి
వారిని కాపాడమని తండ్రిని వేడుతున్న ప్రభువు,
మనుష్యులచేత విసర్జింపబడి, చూడనొల్లనివానిగా సిలువపై ఉన్నప్పటికీ
తండ్రీ వీరేమి చేయుచున్నరో వీరెరుగరు గనుక వీరిని
క్షమించమనడం విజ్ఞాపనకు పరాకాష్ట కాదా?
విన్నపాలే విశ్వాసికి ఆభరణాలు
విజ్ఞాపనే విశ్వాసికి విధి, విధానం
వినమ్రతతో నీ ఆత్మను పరిశుద్ధాత్మ ఆధీనంలో ఉంచి
అత్యాసక్తితో ప్రార్థించి, పేతురును విడిపించుకున్న సంఘం వలె
బందీలైన విద్యార్థుల విడుదలకు ఎల్లప్పుడును విజ్ఞాపన చేద్దామా?

– సహోదరి త్రివేణి శ్రీను, రామాంతపూర్






# SIMPLE EXERCISES FOR BACK PAIN

When you exercise, you have to do it without pain.

## Things to Remember:

A change in your lifestyle that has adequate time for doing exercises daily is an essential pre-requisite. Exercises sometimes give instant relief, but many a times you need to continue the exercises for an extended period of time to enjoy relief from pain and to enjoy the benefits of exercise.

These back exercises are aimed at strengthening the muscles in your back which in turn will give you pain relief in the long run. Therefore it is essential to continue doing these exercises everyday even if there is no pain.

It is essential to follow the instructions given by the physiotherapist or a trained medical practitioner while doing the exercise. Each exercise has to be done in a slow manner, one after the other. You can start doing each exercise 5 times and gradually increase the number of times (repetitions) as you feel comfortable.

**1.** First, lie down flat on your back on a hard surface with head facing upwards/sky as shown in the picture. Try to lift your head and shoulders off the surface and return to the original/starting position.

**2.** Now try to lift your head, shoulders and both the hands towards the right side/knee and then come back to starting/original position. And then continue the same towards the left side. These exercises should be continued for 5 to 10 repetitions.

**3.** As shown in the picture, try to extend your neck backwards, hold one of the knees using both hands bring it towards the chest while the other leg is in a straight, extended position. Continue the same for the next leg. Once you mastered this, you can do the same for both legs at the same time by drawing them closer to the chest.

**4.** Lie down on your stomach with your hands and legs stretched out as shown in the picture, lift one of the arms above the surface as much as possible and hold it for 10 counts / seconds and bring it back. Do the same for the next arm, keep repeating this exercise set for about 10 times.

**5.** Try to lift your upper body using both the hands while the hip and both legs remain on the ground. Repeat the exercise for about 10 times.

**6.** Lie down on the ground with both knees bent and feet on the ground. Now lift both legs straight up (without bending knees) as much as possible without pain. Support the leg with both hands as given in the picture, and gradually lower them back to the ground. Try doing this exercise 5 times daily. If lifting both legs is difficult, try one leg after the other. Once comfortable, you can try with both legs.

**7.** While standing place your both hands as given in the picture. Try to bend backwards as much as it is comfortable, and hold this position for 5 counts / seconds.

Return to normal standing position. Repeat this exercise as much as possible.

**8.** Stand close to a wall with your head, shoulders, back and hips against the wall. Keep your feet one foot away from the wall. While pressing the back against the wall

try to slide down the body by bending your knees and hip as shown in the picture.

The following exercise will strengthen the muscles of your back and hip.

**1.** As shown in the picture, lie down on your stomach with both legs straight on the ground.


**2.** Now lift the left leg without bending its knee

**3.** The front of hip and the lower back should be on the ground. Do not lift them off the ground.

**4.** Lower the leg to the ground and return to the starting position.


**5.** Repeat this 5 times Similarly, exercise the right leg 5 times

Note: As mentioned earlier in point 2, please do not lift the lower back while lifting the leg. [Collection from Missionary Upholders Trust health tips]



PUZZLE

# ఆగస్టు '19 పజిల్ – ఓబద్యా (1 అధ్యాయము)



**అడ్డం:**

3. ఎదోమీయుల బలాన్ని సూచించేవారు ఎవరు ?
4. ఓబద్యా గ్రంథం దేని ద్వారా బయలుపరచబడింది ?
6. ఈ గ్రంథంలో మనం గ్రహించవలసిన దేవుని గుణలక్షణం ఏమిటి ?
7. ఎదోము యూదాకు ఏ దిక్కునున్న పొరుగుదేశం ?
9. ఎదోమీయుల యొక్క పూర్తి నాశనాన్ని వివరించడానికి ఉపయోగించబడిన రెండవ రూపకాలంకారం ఏది ?

**నిలువు:**

1. ఏశావు మనుమని పేరేమిటి ?
2. ఓబద్యా గ్రంథం యొక్క ముఖ్య ఉద్దేశ్యమేమిటి ?
5. ఎదోమీయుల యొక్క ముఖ్యమైన పాపమేమిటి ?
8. ఎదోమీయుల యొక్క పూర్తి నాశనాన్ని వివరించడానికి ఉపయోగించబడిన మొదటి రూపకాలంకారం ఏది ?
10. ఎదోమీయుల మూల పురుషుడు ఎవరు ?

**– సహోదరి త్రివేణి శ్రీను, రామాంతపూర్**

# జులై '19 పజిల్ జవాబులు

**నిలువు**

1. ప్రళయము
2. హెచ్చరిక నాదము
4. యెహోవా దేవుడు
5. పేతురు
7. పసరు పురుగు

**అడ్డం**


3. అవిధేయత
6. యెహోషాపాతు
8. ఉపవాసదినము
10. పెతూయేలు
9. పశువులు

**విజేతలు**

1. యం. డానియేల్, యన్.ఐ.టి., వరంగల్
2. జి. ప్రశాంతి వేణు, వరంగల్
3. యం. శామ్యూల్ జాన్, అచ్చంపేట
4. యం. ప్రియా శశికిరణ్, ఎల్.బి. నగర్





# TREASURER'S REPORT

# కోశాధికారి కలం నుండి.....

**"మీరు తృప్తినొందునంతగా నేను ధాన్యమును క్రొత్త ద్రాక్షారసమును తైలమును మీకు పంపించెదను"** (యోవేలు 2:19)

ప్రియమైన UESI - TS సభ్యులందరికి ప్రభుక్రీస్తు నామములో శుభములు.

యోవేలు గ్రంథములో వ్రాయబడినట్లుగా, ఆయన ప్రజలు తమ సంపూర్ణ హృదయమును సమర్పించి ఆయన సన్నిధిలో ఉపవాసముతో ప్రార్థన చేస్తే గొప్ప దేవుడు తప్పకుండ కనికరించి తృప్తినొందునంతగా దీవిస్తాడు అని గమనించగలము. మనము కూడా UESI - TS పరిచర్య అవసరముల గురించి ప్రతి దినము ఎంతో ఆసక్తితో ప్రార్థించ వలసినదిగా మనవి చేస్తున్నాను.

అయితే సామెతలు 11:24-25 లో చెప్పబడినట్లు "వెదజల్లి అభివృద్ధి పొందువారు కలరు తగిన దానికన్న తక్కువ ఇచ్చి లేమికి వచ్చువారు కలరు. ఔదార్యముగలవారు పుష్టినొందుదురు", కనుక సంఘము/పరిచర్య యొక్క అవసరములను తీర్చడానికి దేవుడు తన ప్రజలనే వాడుకుంటాడు అని గుర్తు పెట్టుకోవాలి. అసలు దేవుడు మనకు ఇచ్చేదే మన ద్వారా మరికొంత మంది దీవించబడాలి అని కానీ చాల సమయాలలో ఇది మర్చిపోయి, మన సొంత అవసరాలను తీర్చుకొని మిన్నకుంటాము. ఒకొక్కసారి మన ద్వారా వేరేవారికి వెళ్లవలసిన దీవెన వారికి పోనివ్వకుండా (మనకి వచ్చిన ఆదాయమును కొంత పంచుకొనక) దేవునికి అవిధేయత చూపుతున్నాము.

ఈ రోజుల్లో చాలా వరకు వచ్చిన రాబడిని ఎంత ఎక్కువ జమ చేయాలా అని ఆలోచిస్తున్నారు కానీ దాని ద్వారా ఆయన పని విస్తరణకు ఎలా ఉపయోగపడగలను, అలాంటి అవకాశాలు ఏమైనా ఉన్నాయా అని వెదికే వారు చాలా తగ్గిపోతున్నారు. విద్యార్థి పరిచర్య అవసరాలు మనముందుకు తేబడినప్పుడు, వాటిలో పాలు పంచుకోవడానికి దేవుడు అవకాశము ఇచ్చినప్పుడు నేను ఎలా స్పందిస్తున్నాను అని అందరమూ పరీక్షించుకోవాలి.

**స్తుతించండి:**

1. స్టాఫ్‌కు సకాలములో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి
2. నేషనల్ AGM ఎంతో చక్కగా దేవునికి మహిమకరముగా జరిగిన దాన్ని బట్టి

**ప్రార్థించండి:**

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7.7 లక్షల కొరకు, నూతన బడ్జెట్‌కు తగిన విధముగా అన్ని EU, EGF స్పందించులాగున
2. ఇప్పటివరకు ఉన్న కొరత Rs. 2,31,141 కొరకు
3. 1-2 Sept 2019న స్టడీ సెంటర్‌లో జరగవలసిన **State Treasurers** కాన్ఫరెన్స్ కోసం,
4. స్టడీ సెంటర్ 2nd & 3rd Phase నిర్మాణ పనులకు పూర్తి చేయడానికి అవసరమైన Rs. **60,00,000** నిమిత్తం

ప్రశ్న : తెలంగాణ రాష్ట్ర కోశాధికారుల సమావేశము ఎప్పుడు, ఎక్కడ జరుగుతుంది? ఎవరు హాజరు కావాలి?
జవాబు : 2019 సెప్టెంబర్ 1-2 తేదీలలో మన రాష్ట్ర స్టడీ సెంటర్, జంగంపేట, జిన్నారం నందు జరుగుతుంది. EU మరియు EGF కోశాధికారులు తప్పకుండ హాజరు కావాలి, వారికి వీలుకాని పక్షమున ప్రెసిడెంట్ లేదా సెక్రటరీ తప్పక హాజరుకావాలి.

ఇట్లు,
క్రీస్తులో మీ సహోదరుడు,
D. Anil Kumar
డి. అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. | | | |
|---|---|---|---|
| July'19 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 5,56,502 | Field Staff Salaries | 447,421 |
| Staff Support | 57,000 | Office Staff Salaries | 53,005 |
| | | AGM TS Students Registration | 17,000 |
| | | Missionary Upholders Trust | 7,200 |
| Deficit | 231,141 | Office Rent | 12,800 |
| | | Repairs & Maintenance | 26,016 |
| | | Training Programme | 6,694 |
| | | UESI | 25,000 |
| | | Bihar | 16,000 |
| | | NEGF | 3,000 |
| | | Previous Month's Deficit | 230,507 |
| **Total** | **844,643** | **Total** | **844,643** |

# క్షమించు




– నిన్ను విడిచి నే ప్రయాణం చేసిన జాడలు

– ఇప్పుడు నీరు లేని ఒయాసిస్సులు

– నువ్వు రమ్మన్నా రాక నిన్ను విడిచి వెళ్ళిన నా సుదూర ప్రయాణాలే

– ఇప్పుడు నడి సంద్రములో నన్ను ముంచి పైకి రాకుండా చేసిన తిరుగటి రాళ్ళు.

– నిను కాదని వెళ్ళిన అందాల సౌధాలే – ఇప్పుడు సున్నం కొట్టిన సమాధులు

– నీ చేతిలో నుంచి నా చేతిని లాక్కున్న నా మూర్ఖత్వమే – ఇప్పుడు నా పతనానికి పందిళ్ళు.

– నీతో కలిసి నిర్గమం చేయలేక మార్గం మధ్యలో అలసి ఆపేసిన నా ప్రయాణమే

– ఇప్పుడు నా తాత్కాలిక నిశీధి మజిలీ

– నా రాక కోసం ఎదురు చూసిన నీ అలసిన కళ్ళను అర్థం చేసుకోలేని నా మనస్సే

– ఇప్పుడు పగిలిన అద్దపు ముక్కలు.

– నీతో చేసిన బాసలను నిలబెట్టుకోలేని నా మాటలే – ఇప్పుడు గాల్లో వేలాడే కోటలు

– నీ మహిమను కోరలేని నా అజ్ఞానమే – ఇప్పుడు నా జీవనంలో వెలుగులేని రేఖలు.

– నీ హృదయానికి గాయం చేస్తూ మళ్ళీ మళ్ళీ నిన్ను సిలువకేసి కొట్టిన నా చేతులే

– ఇప్పుడు నా పాత జీవితాన్ని చూపించే దర్పణాలు

– కనీసం ఇప్పుడు కూడా నీ ఊసులను తలంచని నా రాతి మనస్సే

– నీకు నాకు మధ్య వారధి లేని వంతెన.

– నీ మహిమను కోరలేని నేను నీ కుమారుడనెలా అవుతాను ? కానీ... నీషరతులు లేని ప్రేమలో నేను బందీనై నీ ప్రేమ ముందు నేను ఓడిపోయాను నువ్వే గెలిచావు ప్రభూ.... నా దోషాలను కడిగేసిన నీకు ఏమి ఇవ్వగలను

– నీ ఋణం ఎలా తీర్చుకోగలను ప్రభూ...

– సహో. రాజ్ కుమార్ కోరళ్ళ

స్టాఫ్ కోఆర్డినేటర్, దిల్‌షుక్‌నగర్.

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.